విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 25 డిసెంబర్ 2024 8 పేజీలు



త్వరలో డీసిల్టేషన్ పాయింట్లు

1,37,686 మెట్రిక్ టన్నుల ఉచిత ఇసుక - పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు

ఇసుక అక్రమ రవాణా ఉపేక్షించేదిలేదు : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: నూతన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజలకు అందుబాటులోకి పారదర్శకంగా ఇసుక అందేలా, ప్రభుత్వానికి ఇసుక ద్వారా ఎలాంటి ఆదాయం ఆశించకుండా పలు చర్యలు చేపట్టిందని, జనవరి మొదటి వారం నుండి జిల్లాలో మూడు డీసిల్టేషన్ పాయింట్ల నుండి సుమారు 1,37,686 మెట్రిక్ టన్నుల ఇసుక

2

నారావారిపల్లె అభివృద్ధికి...

సమగ్ర ప్రణాళిక

జాతీయ రహదారుల పనులు వేగవంతం చేయాలి

- ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని నారా చంద్రబాబునాయుడు స్వగ్రామం నారావారిపల్లె అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని... జిల్లాలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల పురోగతి వేగవంతం కావాలని ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ పరిపాలన భవనంలో మంగళవారం తిరుపతి కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టరు శుభం బన్సల్ తో కలసి సంబంధిత అధికారులతో నారావారిపల్లి అభివృద్ధికి సంబంధించి, శెట్టిపల్లి భూములు, జాతీయ రహదారుల భూ సేకరణ, నిర్మాణ పురోగతి అంశాలపై ప్రద్యుమ్న సమీక్షించారు. నారావారిపల్లెలో కమ్యూనిటీ అసెట్స్ సర్వే చేపట్టాలన్నారు. స్కిల్లింగ్, స్వయం శక్తి ప్లస్ కార్యక్రమం కింద వృత్తి నైపుణ్యం అవసరమైన రంగాల్లో యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తారన్నారు. అవసరమైతే అటువంటి వాటికి ఫీజు చెల్లించాలన్నారు. స్కిల్ సెన్సస్ గ్రామంలో పూర్తి చేసి స్కిల్ ప్రొఫైల్ సిద్ధం చేయాలన్నారు. స్కిల్ ఎవాల్యూషన్ క్రెడిబుల్ కంపెనీ ద్వారా అంచనా వేయించాలని సూచించారు. శ్రీసిటీ, షార్, తిరుమల శ్రీవారి పుణ్యక్షేత్రం, గుడిమల్లం, ఈఎంసీ, పలు విద్యా సంస్థలు, సముద్ర తీరం తదితర అన్ని రకాల సదుపాయాలతో విలక్షణమైన డైవర్సిఫైడ్ సిస్టం తిరుపతి జిల్లాలో అందుబాటులో ఉందన్నారు. జీరో బేస్డ్ బడ్జెట్ ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించాలని... దానికి యూనిక్ ప్రొడక్ట్ మెషినరీ ఉపయోగించి తొందర్లో ప్రారంభించాలన్నారు. ఉద్యానవన పంటలు ప్రమోట్ చేసి, మామిడికి ప్రత్యామ్నాయంగా డైవర్సిఫైడ్ పంటలు వేయాలని ఉద్యాన శాఖ అధికారికి సూచించారు. అటానమస్ డ్రోన్ లను జిల్లాలో

2

శ్రీవారి భక్తులకు మరింత నాణ్యమైన సేవలు

స్విమ్స్‌కు జాతీయ హోదాకు సిఫార్సు : టీటీడీ చైర్మన్

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో ముఖ్య నిర్ణయాలు టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బిఆర్ నాయుడు అధ్యక్షతన, టీటీడీ ఈవో జె.శ్యామలరావుతో కలిసి మంగళవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీటీడీ ఆలయాలు, ఆస్తుల ప్రపంచ విస్తరణ అవసరమైన సూచనల కొరకు నిపుణులతో కమిటీ ఏర్పాటుకు ఆమోదం. ఈ కమిటీ ఇచ్చే రిపోర్టు ప్రకారం తదుపరి చర్యలు తీసుకునేందుకు నిర్ణయం. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు దేశంలోని ప్రముఖ ప్రాంతాల్లో శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయాలు నిర్మించేందుకు కమిటీ ఏర్పాటుకు ఆమోదం. స్విమ్స్ ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయా లని, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి. కాలినడక దారులలో వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించేందుకుగాను అవసరమైన సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది, అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటుకు ఆమోదం. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేం దుకు ఫీడ్ బ్యాక్ మేనేజ్మెంట్ సిస్టం ఏర్పాటు చేయాలని నిర్ణ యం. ఈ మేరకు ఏపీ డిజిటల్ కార్పొరేషన్ సహకారంతో భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని నిర్ణయం. తిరుమలలోని బిగ్ , జనతా క్యాంటిన్ ల నిర్వహణ, మరింత నాణ్యంగా ఆహార పదార్థాలు తయారు చేసేందుకు దేశంలోని ప్రముఖ సంస్థలకు క్యాంటీన్ల నిర్వహణ లైసెన్సుల జారీలో నూతన విధానం అమలుకు ఆమోదం. తిరుమల అన్నప్రసాద విభాగంలో మరింత నాణ్యంగా అన్నప్రసాదాలు అందించేందుకు ఎస్ ఎల్ ఎస్ ఎం పి సి ద్వారా కాంట్రాక్ట్ ప్రాతిపదికన వివిధ విభాగాలలో 258 మంది సిబ్బందిని తీసుకునేందుకు ఆమోదం. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న సాంప్రదాయ పాఠశాలకు ఎస్వీ విద్యాదాన ట్రస్టు నుండి రూ.2 కోట్లు ఆర్థిక సాయం చేసేందుకు ఆమోదం. శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తుల ఆరోగ్యం దృష్ట్యా ఆహార పదార్థాలను తనిఖీ చేసేందుకు టీటీడీలో ఫుడ్ సెఫ్టి విభాగం ఏర్పాటుతో పాటు అందుకు అనుగుణంగా సీనియర్ ఫుడ్ సేఫ్టి ఆఫీసర్ పోస్టును ఎస్ ఎల్ ఎస్ ఎం పి సి కార్పొరేషన్ ద్వారా భర్తీ చేసేందుకు ఆమోదం. శ్రీవారి దర్శనానికి సర్వ దర్శనం క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సౌకర్యార్థం ఆల్వార్ ట్యాంక్ విశ్రాంతి భవనాల నుండి బాట గంగమ్మ సర్కిల్ మధ్యలో రూ.3.36 కోట్లతో 6 టాయిలెట్ బ్లాక్స్ నిర్మించేందుకు ఆమోదం. ఒంటి మిట్ట కోదండ రామాలయంలో విమాన గోపురానికి రూ.43 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు చేయాలని నిర్ణయం. ముంబైలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థానిక సిడ్కో కేటాయించిన 3.60 ఎకరాల స్థలానికి నిర్ణయించిన రూ.20కోట్లకు పైగా ఉన్న లీజు ధరను తగ్గించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయం. ఈ సమావేశంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, పలువురు బోర్డు సభ్యులు, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్ పాల్గొన్నారు.

- ఉన్న కొద్దిమంది అధికారులకూ అదనపు బాధ్యతలు

- తిరోగమనంలో తిరుపతి ఆర్టీసీ

తగ్గిపోతున్న ఆదాయం - పట్టించుకోని ప్రభుత్వం

అక్కడంతా..

ఇన్ ఛార్జ్ లే..

విశాలాంధ్ర-తిరుపతి కార్పొరేషన్: అదో ఆధ్యాత్మిక కేంద్రం.. ప్రపంచానికే పరిచయమున్న గొప్ప నగరం. నిత్యం పర్యాటకులు, భక్తులు తచ్చాడుతున్న ప్రాంతమది. అక్కడి ఆర్టీసీకి జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. అలాంటి ఆర్టీసీ బస్టాండుకు ఆదాయమూ అధికంగానే ఉంటుంది. ఇలాంటి పరిస్థిల్లో అక్కడి కార్యాలయంలో అధికారుల కొరత ఏర్పడింది. కీలకమైన పోస్టులన్నీ ఇన్ ఛార్జ్ ల చేతిలోనే ఉండిపోయాయి. ప్రయాణికులకు సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. బస్టాండు నిర్వహణ నామమాత్రంగానే ఉంది. గత 2021లో తిరుపతి బస్టాండ్ ఆదాయంలో రాష్ట్రంలో తొలి స్థానంలో ఉండేది. గతంకంటే ఆదాయం దాదాపుగా భారీ మొత్తంలో తగ్గిపోయింది. సరైన నిర్వహణ లేక ఆర్టీసీ రాబడి గణనీయంగా తగ్గింపో యిందని పలువురు అధికారులు చెబుతున్న మాట. 2021లో రూ.1.7కోట్లు వరకు వచ్చే ఆదాయం

2

బ్యాంకులు రుణాలు మంజూరు చేసి...

జిల్లా సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

- ప్రైవేట్ బ్యాంకుల పనితీరుపై కలెక్టర్ ఆగ్రహం

2

త్వరలో డీసిల్టేషన్ పాయింట్లు

(మొదటి పేజీ తరువాయి) స్టాక్ యార్డు పాయింట్ల నందు పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇసుక అక్రమ రవాణా ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, జెసి శుభం బన్సల్ లతో కలిసి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజలకు అందుబాటులోకి పారదర్శకంగా ఇసుక అందేలా ప్రభుత్వానికి ఇసుక ద్వారా ఎలాంటి ఆదాయం ఆశించకుండా పలు చర్యలు చేపట్టిందని, ఈ ఉచిత ఇసుక విధానంలో గత మాసాలలో పలు డిపోలు ద్వారా ఇసుక అందుబాటులో ఉంచగా ప్రజలు వినియోగించు కున్నారని తెలుపుతూ జిల్లాలో గుర్తించిన మూడు డీసిల్టేషన్ పాయింట్లలో రెండు పెళ్లకూరు మండలం నందు, మరొకటి గూడలి కోట మండలం నందు ఏర్పాటుకు ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు వచ్చాయని అధికారులు తెలుపగా, స్వర్ణముఖి నది పరీవాహక ప్రాంతం నందు తొందర్లో పాలచూర్ అనికట్ అప్ స్ట్రీమ్ పుల్లూరు గ్రామం, పెళ్లకూరు మండలం నందు 1.920 హెక్టార్ లలో 28782 క్యూబిక్ మీటర్లు, 43173 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంటుందని, పాలచూరు అనికట్ డౌన్ స్ట్రీమ్, దిగువ కలువకూరు గ్రామం పెళ్లకూరు మండలం నందు 1.821 హెక్టార్ లలో 27309 క్యూబిక్ మీటర్లు, 40963 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంటుందని, స్వర్ణ ముఖి బ్యారేజి సమీపంలో గూడలి గ్రామం, కోట మండలం నందు 2.300 హెక్టార్ ల విస్తీర్ణంలో 35700 క్యూబిక్ మీటర్లు, 53550 మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులోకి రానున్నదని తెలిపారు.

సమగ్ర ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి) కనీసం రెండు అందుబాటులోకి తేవాలని, తద్వారా డ్రోన్స్ ను పోలీస్ వారు వినియోగించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పెట్రోలింగ్ చేయవచ్చన్నారు. అలాగే ఏదైనా సంఘటనలు జరిగితే వాటిని డ్రోన్ల ద్వారా రికార్డు చేయాలన్నారు. సెక్రటరీ గారి సూచనల మేరకు మార్గదర్శకాల మేరకు ప్రణాళికలు మరింత మెరుగ్గా తయారు చేస్తామని తెలిపారు. అనంతరం వీరందరూ రేణిగుంట-నాయుడుపేట జాతీయ రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, జిల్లా పంచాయతీ అధికారిణి సుశీల దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇన్ ఛార్జ్ లే..

(మొదటి పేజీ తరువాయి) ప్రస్తుతం రూ.1.33కోట్లుకు పడిపోయిందని అధికారుల అంటున్నారు. ఇన్ ఛార్జ్ ల చేతిలోనే పోస్టులన్ని ఉండిపోవడం.. పోస్టుల భర్తీకి ప్రభుత్వం నుంచి చొరవ లేకపోవడం వంటివి ప్రధాన కారణా లుగా తెలుస్తున్నాయి. ప్రధాన పోస్టుల్లో ఇన్ ఛార్జ్ లు.. తిరుపతి డిపిటివోగా పనిచేస్తున్న చెంగల్ రెడ్డి ఈడీగా పదోన్నతిపై విజయవాడకు వెళ్లారు. చిత్తూరు డిపిటివోగా పనిచేస్తున్న జగదీష్ తిరుపతి జిల్లా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తు న్నారు. ఇక తిరుమల డిఎంగా పనిచేస్తున్న విశ్వనాథంకు సీటీఎంగా అదనపు బాధ్యతలు అప్పగించారు. తిరుపతి డీఎంగా విధులు నిర్వ ర్తిస్తున్న బాలాజీకి శ్రీకాళహస్తి ఇన్ ఛార్జ్ డీఎంగా బాధ్యతలు ఇచ్చారు. చిత్తూరు జిల్లాలో పర్సనల్ ఆఫీసర్గా పనిచేస్తున్న సహజద్ ను తిరుపతి జిల్లాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. తిరుపతి సెంట్రల్ బస్టాండ్ పరిధిలో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ గా పనిచేస్తున్న రామచంద్రా నాయుడుకు కార్గో ఇన్ ఛార్జ్ బాధ్యలతో పాటుగా చెన్నై బస్టాండ్ కూ ఇన్ ఛార్జ్ గా అదనపు బాధ్యతలు కేటాయించారు. ఇన్ ఛార్జ్ ల స్థానంలో రెగ్యులర్ అధికారులను నియమించిన క్రమేనా పడిపోతున్న ఆర్టీసీ ఆదాయాన్ని పెంచడంతో పాటు ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడాలని పలువురు అంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం తక్షణమే చొరవ తీసు కొని ఇన్ ఛార్జ్ ల స్థానంలో రెగ్యులర్ అధికారులను నియమించాలని కోరుకుంటున్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

విశాలాంధ్ర - చిత్తూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలకు ప్రైవేటు బ్యాంకులైన హెచ్ డి ఎఫ్ సి, కోటక్, ఐసిఐసి ఇతరత్రా బ్యాంకులు కేటాయించిన లక్ష్యాలను ఎందుకు పూర్తిచేయడం లేదు అంటూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బ్యాంకర్లను ప్రశ్నించారు. జిల్లా సమగ్ర అభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకమని ఈ దిశగా బ్యాంకర్లు పనిచేయాలని సూచించారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపుమందిరంలో డిసిసి , డిఎల్ఆర్ సి సమావేశం లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగంలో రైతులకు పంట పెట్టుబడిగా అవసరమైన పంట రుణాలు, షార్ట్ టర్మ్ క్రాప్ ప్రొడక్షన్ రుణాల మంజూరులో ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడంలో ప్రైవేటు బ్యాంకు లు అనాసక్తి చూపుతున్నాయని, ఆర్థిక అభివృద్ధిలో బ్యాంకుల భాగస్వామ్యం ఎంతో అవసరమ న్నారు. పంట పెట్టుబడి సాయం కోసం రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు శ్రద్ధ చూపాలని సూచించారు. జిల్లా వ్యవసాయ, పారిశ్రామిక ఆర్థికంగా అభివృద్ధి చెందడం లో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాల ద్వారా మేలు జరిగేలా అర్హులైన లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయాలనన్నారు..పీఎం స్వనిధి, స్టాండప్ ఇండియా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఇలా కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే పథకాలకు సంబంధించి జిల్లాలో ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలని సూచించారు. చిత్తూరు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు జిల్లా సమగ్ర అభివృద్ధికి తమ వంతు భాగస్వామ్యం ను మెరుగు పరుచుకోవాలని వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడంలో సంబంధిత పథకాలకు సంబంధించి అవగాహన పెంచుకొని అర్హులకు ఆర్టికల్ అబ్ధి చేకూరి అభివృద్ధి చెందేలా కృషి చేయాలని సూచించారు. వ్యవ సాయ రంగంతో పాటు పశు పోషణ, చేపల పెంపకం, తేనె తీగల పెంపకానికి సంబ ంధించి కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రైతులకు రూ.3 లక్షల వరకు ఋణాలను అందించడం జరుగుతుందన్నారు. జన్ సురక్ష స్కీమ్ కింద ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం ద్వారా సంవత్సరానికి రూ.436లు చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణం సంభవించినప్పుడు రూ.2 లక్షలు ఇన్సూరెన్స్, ప్రధాన మంత్రి సూరక్షా బీమా యోజన పథకం ద్వారా సంవత్సరానికి రూ.20 చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణించినా అంగ వైకల్యం కలిగినా ఇన్సూరెన్స్ పొందే పథకాల పై గ్రామ పంచాయతీల్లో 2024 అక్టోబర్ 10 నుండి 2025 జనవరి 15 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్దేశించి నిర్వహి స్తున్నామన్నారు. ఈ సమావేశానికి నాబార్డ్ ఏజిఎం సునీల్, ఎల్ డి ఎం హరీష్, డిసిసిబి సిఈఓ మనోహర్ గౌడ్, జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ రెడ్డి, బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, బ్రాంచ్ కార్యాలయం: 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్‌నగర్, రెవిన్యూ కాలనీ, వార్డ్ నం.51, విద్యుత్ భవన్ ఎదుట, ఆంధ్రాబ్యాంక్ పైన, కర్నూలు-518002

డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు ఈ కింద వివరించినట్లుగా మీ యొక్క స్థిర ఆస్తి(లు)ని తనఖా పెట్టుట ద్వారా ఆస్తి సౌకర్యం(లు)పై హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుండి హోమ్‌లోన్/లోన్ వినియోగించుకున్నారు. ఈ మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనారు; మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయి పడిన మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాలకు పంపిన డిమాండ్ నోటీసు అందజేయబడక తిరిగి పంపబడినది. అందుచేత ప్రత్యామ్నాయ సర్వీసుగా ఈ నోటీసులోని అంశాలను సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 నిబంధన 3(1)తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇప్పుడు ప్రచురించబడుచున్నవి. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, మొత్తం బకాయిలు, సెక్షన్ 13 (2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేసిన మొత్తం మొదలైన వాటి వివరాలు ఈ కింద ఇవ్వబడ్డాయి :

ప. సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ రుణఖాతా నం./రుణ మొత్తం/బ్రాంచ్	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం
1	1. శ్రీ కొండూరు శ్రీనివాసులు రెడ్డి తండ్రి కె.దయాకర్ రెడ్డి ...రుణగ్రహీత 2. శ్రీమతి కొండూరు శరణ్య భర్త కె. శ్రీనివాసులు రెడ్డి ... సహ-రుణగ్రహీత ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ మెట్టు, నెల్లూరు జిల్లా, పిన్-524413 రెఫ్: అప్లికేషన్ సం.లు: **AP/NPT/NAID/A000000009**	05.11.2024	28/11/2024 & తేదీ :11/11/2024 నాటికి రూ.5,67,819/- (ఐదు లక్షల అరవై ఏడు వేల ఎనిమిది వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, కోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, చిట్టమూరు మండలం, మెట్టు గ్రామం మరియు పంచాయతీ, సర్వే నం:63/1, అసెస్‌మెంట్ నంబర్: 13, ఆర్‌సిసి పైకప్పుతో నిర్మించిన ఇల్లు. సరిహద్దులు:- తూర్పు: ఈ స్థలం వీధి కొలత-33.06 అడుగులు. పశ్చిమం : పెనుబోలు సుబ్రహ్మణ్యం రెడ్డి తండ్రి వీరస్వామి రెడ్డి ఇల్లు, ఈ వైపు కొలత 33 అడుగులు, ఉత్తరం: కొండూరు మస్తాన్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ఇల్లు ఈ వైపు కొలత 77 అడుగులు, దక్షిణం : కొండూరు నాగూరు రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి ఇల్లు ఈ వైపు కొలత 76 అడుగులు. ఈ సరిహద్దులలో 34 అంకణాల 272 చ.గ.ల విస్తీర్ణం ఉన్న స్థలం. దీనిలో అన్ని అనుభవహక్కులతో అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో పాటు 14.5 అంకణాలు లేదా 1044 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి పైకప్పు ఇల్లు"		
2	1. శ్రీ ముతరాసి నాగభూషణం తండ్రి ఎం.రామమూర్తి, ...రుణగ్రహీత, 2.శ్రీమతి. ఎం.జయప్రియ భర్త ఎం.నాగభూషణం...సహ-రుణగ్రహీత. ఇద్దరూనివసించునది: ఆర్/ఓ డి.నం: 3-19/3, జంగాలపల్లి పెంగర గుంట, పలమనేరు, చిత్తూరు జిల్లా, పిన్-517408 రెఫ్: అప్లికేషన్ సం.లు: **AP/MAD/GRMK/A000000061**	05.11.2024	28/11/2024 & తేదీ :11/11/2024 నాటికి రూ.7,25,429/- (ఏడు లక్షల ఇరవైఐదు వేల నాలుగు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "చిత్తూరు జిల్లా, పలమనేరు సబ్-రిజిస్ట్రార్, పలమనేరు మండలం, పెంగరగుంట రెవెన్యూ గ్రామం మరియు పంచాయతీ, జంగాలపల్లె గ్రామం ఆర్‌ఎస్. నెం: 448 పైకి, 133.33 చదరపు గజాల స్థలం, ని ఇంటి డోర్ సం: 3-19/3 ద్వారా నిర్మించబడింది. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: రామచంద్రయ్యకు చెందిన ఇల్లు, ఉత్తరం: ఆనందకు చెందిన ఇల్లు, దక్షిణం : శ్రీ వినాయకస్వామి ఆలయం మరియు రహదారి విస్తీర్ణం: తూర్పు నుండి పడమర రెండు వైపులా 40 అడుగులు లేదా 12.92 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 30 అడుగులు లేదా 9.144 మీటర్లు, పై చెప్పిన మొత్తం ప్రదేశం 133.33 చదరపు గజాల స్థలం మరియు అందులో నిర్మించిన ఇల్లు."		
3	1. శ్రీ పి.హేమంత్ కుమార్ తండ్రి పి.సత్య నారాయణ ...రుణగ్రహీత, 2. శ్రీమతి టి.రమ్య భర్త పి.హేమంత్ కుమార్,...సహ-రుణగ్రహీత. 3. శ్రీ పి. సత్య నారాయణ తండ్రి పి.రమణయ్య, ...2వ సహ-రుణగ్రహీత అందరి నివాసం: ఆర్/ఓ. హెచ్.నం: 2-683, కొండమిట్ట, శ్రీ కాళహస్తి, చిత్తూరు జిల్లా- 517644, రెఫ్: అప్లికేషన్ నం.లు: **AP/NLR/TPTI/A000000047**	05.11.2024	27/11/2024 & తేదీ :11/11/2024 నాటికి రూ.11,57,603/- (పదకొండు లక్షల యాభైఏడు వేల ఆరువందల మూడు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి సబ్-జిల్లా, శ్రీకాళహస్తి టౌన్ మరియు మునిసిపాలిటీ సర్వే నెం: 245/2, కుమారస్వామి తిప్ప, సిలార్ స్ట్రీట్, ఇమామ్ స్ట్రీట్ వార్డ్ నం: 7, పాత అసెస్‌మెంట్ నెం: 5022, కొత్త డోర్ నెం: 7-731, 7- 731-1, అసెస్‌మెంట్ నం: (10833) 1011011442, 1011015500 లోని ఇంటి స్థలం. సరిహద్దులు:- తూర్పు: ఎస్.కె.గుల్జార్ బేగం ఇల్లు, పశ్చిమం: ఖాజా మొహిద్దీన్ ఇల్లు, ఉత్తరం: ఈ ఇల్లు, రాజా వీధికి ఉమ్మడి దారి, దక్షిణం: పి.రామకృష్ణయ్య ఇల్లు, తూర్పు-పడమర: 14 అ॥లు లేదా 4.26 మీటర్లు, ఉత్తర-దక్షిణం: 27 1/4 అ॥లు లేదా 8.30 మీటర్లు. కొలత 381 1/2 అ॥లు లేదా 42.38 చదరపు గజాలు లేదా 35.43 చదరపు మీటర్ల స్థలం మరియు అందులో నిర్మించబడిన 381 1/2 చదరపు అడుగుల ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్. కొలత (తూర్పు-పడమర: 14అడుగులు, ఉత్తరం-దక్షిణం: 27 1/4 అడుగులు,) మరియు అందులో బిగించిన తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, వస్తువులు, విద్యుత్ సర్వీస్ నెం: 5430320004 , అన్ని గోడలపై పూర్తి హక్కులు, ఉత్తరం వైపు నుండి తూర్పు వైపు రాకపోకలకు రాజా వీధి ఉమ్మడి గోడ మార్గం మరియు ఆ భవనంపై నిర్మించిన అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు."		
4	1. శ్రీ పండి శ్రీనివాసులు, తండ్రి పండి వీరాస్వామి ...రుణగ్రహీత. 2. శ్రీమతి పండి భువనేశ్వరి...సహ-రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ నవలాకుల గార్డెన్స్, 4వ మైల్, నెల్లూరు, నెల్లూరు జిల్లా, పిన్‌కోడ్: 524002. రెఫ్: అప్లికేషన్ సం.లు: **AP/NLR/NLOR/A000000260 & CO/CPC/CPOF/A000003704.**	05.10.2024	15/11/2024 & తేదీ :11/11/2024 నాటికి రూ.46,84,582/- (నలభై ఆరు లక్షల ఎనభైనాలుగు వేల ఐదువందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్, నెల్లూరు సిటీ, ఫతేఖాన్‌పేట, సి.ఎ.ఎస్. నం: 500/3ఎ1, పెండెంవారి వీధి, మున్సిపల్ వార్డ్ నం:23, పాత డోర్ నెం: 531, కొత్త డోర్ నెం. : 240, అసెస్‌మెంట్ నెం: 1031030931, పైకప్పు ఉన్న ఇంటి స్థలం మొదలైనవి. సరిహద్దులు: తూర్పు: పాలడుగు యశోదమ్మ ఇల్లు పక్కన వర్షపు నీరు వెళ్లే ప్రదేశం, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: కనుప రెడ్డి వెంకయ్య ఇంటి పక్కనున్న వర్షపు నీరు వెళ్లే ఉమ్మడి దారి, దక్షిణం: కందులూరు కోటేశ్వరమ్మ ఇంటి స్థలం. ఈ సరిహద్దులలో 14 అంకనాలు లేదా 112 చ.గ.ల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 658.66 చ.అ.ల ఆర్‌సిసి పైకప్పు ఇల్లు, మొదటి అంతస్తులో 698.41 చదరపు గజాల ఆర్‌సిసి పైకప్పు ఇల్లు మరియు ఈ ఇంటికి సంబంధించిన స్థిర తలుపులు, డోర్‌ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం:077501 & 015497 మొదలైనవి మరియు దానికి అనుబంధంగా అన్ని సౌలభ్య హక్కులు"		
5	1. శ్రీ ఎస్. చరణ్ రాజ్ తండ్రి ఎస్.మునస్వామి ...రుణగ్రహీత. 2. శ్రీ ఎస్.మునస్వామి తండ్రి ఎస్.మునిరత్నం, ...సహ-రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. చిన్న సింగమల, తొట్టంబేడు, తిరుపతి జిల్లా, పిన్-517642 రెఫ్: అప్లికేషన్ సం.లు: **AP/NLR/TPTI/A000000152.**	05.11.2024	27/11/2024 & తేదీ :11/11/2024 నాటికి రూ.8,17,708/- (ఎనిమిది లక్షల పదిహేడు వేల ఏడు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి ఉప-జిల్లా, తొట్టంబేడు మండలం, పెద్దకన్నలి గ్రామ ఖాతాలు, (చిన్న సింగసమల గ్రామం) , గ్రామకంఠం సర్వే.నెం: 55/2, ఆ స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం డోర్ నెం: 1డి3-140, అసెస్‌మెంట్ నెం: 140. సరిహద్దులు: తూర్పు: ఎస్.గురప్ప ఇల్లు, పశ్చిమం: ఎస్.జానకి రామ్ ఇల్లు, ఉత్తరం: రాజా వీధి, దక్షిణం: ఎస్. మునిస్వామి ఖాళీ స్థలం, తూర్పు - పడమర: 39 అడుగులు, లేదా 11.88 మీటర్లు, ఉత్తరం - దక్షిణం: 7.31 అడుగులు. 936 చదరపు గజాలు లేదా 104 చదరపు గజాలు లేదా 86.94 చదరపు మీటర్ల కొలత ఖాళీ మరియు అన్ని అనుభవ హక్కులతో 648 చదరపు అడుగుల్లో నిర్మించిన ఆర్‌సిసి భవనం. మొత్తం 104 చదరపు గజాలు."		
6	1. శ్రీ ఎస్.పి.అయూబ్ బాషా తండ్రి ఎస్.పి. మస్తాన్ సాహెబ్ ...రుణగ్రహీత. 2. శ్రీమతి ఎస్.పి. గులాబి భర్త ఎస్.పి. అయూబ్ బాషా, ...సహ-రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. హెచ్.నం. 7-147/ఎ, బజార్ వీధి, నగరి, చిత్తూరు జిల్లా, పిన్-517590. రెఫ్: అప్లికేషన్ నం.లు: **AP/NLR/TPTI/A000000346.**	05.11.2024	27/11/2024 & తేదీ :11/11/2024 నాటికి రూ.16,99,093/- (పదహారు లక్షల తొంభై తొమ్మిది వేల తొంభై మూడు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ -జిల్లా, నగరి ఉప-జిల్లా, నగరి మండలం, నెం: 93, నగరి రెవెన్యూ గ్రామం సర్వే .నెం: 252/2,3, నగరి గ్రామ నివాస ప్రాంతం, ప్రకాశం రోడ్ తూర్పు వైపు, 10వ వార్డు, డోర్ నెం : 10-7-170/ఎ, సరిహద్దులు: తూర్పు : కాలేజ్ ప్రహరీ గోడ & 4.5 అడుగుల వెడల్పు దారి, పడమర: పి.పి. నటరాజన్‌కు చెందిన స్థలం, ఉత్తరం: శ్రీనివాసులు నాయుడుకి చెందిన ఇల్లు, దక్షిణం: 4 అడుగుల వెడల్పు దారి లేదా పి.పి.నటరాజన్ స్థలం. ఈ సరిహద్దుల నడుమ 54.1 చదరపు గజాల విస్తీర్ణపు స్థలానికి కొలతలు తూర్పు-పడమర : 29 1/2 అ॥లు , పశ్చిమం వైపు ఉత్తరం-దక్షిణం :17అడుగులు, తూర్పు వైపు దక్షిణం 16 అడుగులు"		
7	1. శ్రీ తెలిమేటి మణి తండ్రి టి. వెంకటసుబ్బయ్య....రుణగ్రహీత. 2.శ్రీమతి తెలిమేటి సీనమ్మ భర్త తెలిమేటి మణి ...సహ-రుణగ్రహీత. ఇద్దరి నివాసం: ఆర్/ఓ హెచ్.నం : 27-10-361, రాయపుపాలెం, నెల్లూరు టౌన్ మరియు జిల్లా పిన్: 524002. రెఫ్: అప్లికేషన్ నం.లు: **AP/NLR/NLOR/A000000869.**	05.11.2024	27/11/2024 & తేదీ :11/11/2024 నాటికి రూ.10,28,579/- (పది లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదువందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "శ్రీ ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, స్టోన్ హౌస్‌పేట సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్ -2 ఏరియా, సర్వే నం: 561/1, నెల్లూరు నగరం, రాయపుపాలెం, మున్సిపల్ వార్డ్ నెం: 27-3, డోర్ నెం: 1886 దగ్గర , 08 అంకనాలు లేదా 64 చదరపు గజాల స్థలం, కొత్త డోర్ నం: 27-10-361, పురపాలక ఆస్తి పన్ను రసీదు ప్రకారం డోర్ నం: 27-3-1824, పాత అసెస్‌మెంట్ నం: 49825, కొత్త అసెస్‌మెంట్ నం: 1031055961. సరిహద్దులు: తూర్పు: గన్నేరు వెంకట సుబ్బమ్మ ఇంటి స్థలం, పశ్చిమం: మునిసిపల్ వార్డు, ఉత్తరం: మర్రి కుప్పమ్మ స్థలం, దక్షిణం: మునిసిపల్ వార్డు. ఈ సరిహద్దులలో 08 అంకనాలు లేదా 64 చదరపు గజాల స్థలం, దానిలో 432 చదరపు అడుగుల విస్తీర్ణపు ఆర్.సి.సి. పైకప్పు ఇల్లు. అందులోని స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నంబర్: 3321303235562, మీటర్ సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, లెట్రిన్, బాత్‌రూమ్ మరియు దానికి సంబంధించిన అన్ని అనుభవ హక్కులు"		
8	1. శ్రీ తురకా రామకృష్ణ తండ్రి టి.చంటయ్య ...రుణగ్రహీత. 2. శ్రీమతి తురకా రమణమ్మ ...సహ-రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ హెచ్.నం: :41-11, నక్కల గోపాల నగర్, అల్యూమినియం ఫ్యాక్టరీ దగ్గర, కొత్తూరు, అంబలాపురం, నెల్లూరు జిల్లా, పిన్-524004. రెఫ్: అప్లికేషన్ నం.లు: **AP/NLR/NLOR/A000000385**	05.11.2024	20/11/2024 & తేదీ :11/11/2024 నాటికి రూ.10,05,017 (పది లక్షల ఐదువేల పదిహేడు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రర్ ఆఫీస్, నెల్లూరు మున్సిపల్ ఆఫీస్, నెల్లూరు బిట్-1, కొత్తూరు ఏరియా, తిరుమల నగర్, పడమరవైపు సర్వే నెం:2087/1-ఎ, డోర్ నెం: 20- 1ఎ, దానిలో 30 అంకనాలు లేదా 240 చదరపు గజాల స్థలం. సరిహద్దులు : తూర్పు: రోడ్డు, పశ్చిమం: పల్లపు యేసురత్నం స్థలం, ఉత్తరం: ఎగ్జిక్యూటెంట్ యొక్క మిగిలిన స్థలం, దక్షిణం: ఉప్పు రత్నం స్థలం. ఈ సరిహద్దులలో అన్ని అనుభవ హక్కులతో 30 అంకనాలు లేదా 240 చదరపు గజాల ఖాళీ స్థలం"		
9	1. శ్రీ వడ్లమూడి గోపీ కృష్ణ ...రుణగ్రహీత. 2. శ్రీమతి వడ్లమూడి లీలావతి భర్త వి.సుబ్బారావు...సహ-రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. హెచ్.నం: 16-9-206, ముత్యాలపాలెం, వాటర్ ట్యాంక్, నెల్లూరు, పిన్-524003. రెఫ్: అప్లికేషన్ సం.లు: **AP/NLR/NLOR/A000000215.**	05.11.2024	20/11/2024 & తేదీ :11/11/2024 నాటికి రూ.9,81,170 (తొమ్మిది లక్షల ఎనభై ఒక్క వేల నూట డెబ్బై రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రర్ ఆఫీస్. నెల్లూరు బిట్-1 గ్రామం, ముత్యాలపాలెం, సర్వే నం: 446, లే అవుట్ ప్లాన్ ప్లాట్‌లుగా విభజించిన భూమిలో ప్లాట్ నెం: 3, ఖాళీ స్థలం. డోర్ నం: 16/3/497, అసెస్‌మెంట్ నం:1031018939 మొదలైనవి ఆధారంగా ఉన్న రేకుల ఇల్లు. సరిహద్దులు: తూర్పు: అద్దూరు సంజీవయ్య ఇంటి స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: రెడ్డి సిద్దయ్య యొక్క స్థలం, దక్షిణం: సిద్దయ్య శెట్టి సీనయ్య స్థలం. ఈ సరిహద్దుల పరిధిలో 14 అంకణాలు లేదా 93.646 చ.మీ.లు, ఖాళీ స్థలం, దానిలో 3 అంకనాల రేకుల ఇల్లు మరియు అన్ని అనుభవ హక్కులతో దానికి అనుబంధంగా ఉన్న స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్, ఒక్క అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ హెచ్.ఎస్.సి. నం:10/454370, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, లెట్రిన్, బాత్ రూమ్‌లు, నాలుగు వైపుల ప్రహరీ గోడలు, చేతి పంపు మొదలైనవి"		
10	1. శ్రీమతి టి.పావని భర్త టి.వి.వి.సతీష్ వర్మ,... రుణగ్రహీత 2. శ్రీ టి. శ్రీనివాస వర్మ తండ్రి టి.వి.వి.సతీష్ వర్మ,... సహ-రుణగ్రహీత, ఇద్దరి నివాసం: ఆర్/ఓ హెచ్.నం: 18-1-38, కె టి రోడ్డు, తిరుపతి, చిత్తూరు జిల్లా, పిన్-517501 రెఫ్: అప్లికేషన్ నం.లు: **AP/NLR/NLOR/A000000513.**	05.11.2024	27/11/2024 & తేదీ :11/11/2024 నాటికి రూ.37,55,237/- (ముప్పై ఏడు లక్షల యాభైఐదు వేల రెండు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "చిత్తూరు జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, తిరుపతి అర్బన్ మండలం, నం:39, తిరుపతి గ్రామం, తిరుపతి టౌన్, మున్సిపల్ వార్డ్ నం:18, కపిలతీర్థం రోడ్డు, సర్వే నెం: 472, డోర్ నెం: 18-1- 38, అసెస్‌మెంట్ నం: 1012029210, దీనిలో దక్షిణంవైపు స్థలంలో ఆర్‌సిసి పైకప్పు ఇల్లు. సరిహద్దులు: తూర్పు:పి.విజయ లక్ష్మి ఇల్లు, పశ్చిమం: కపిలతీర్థం రోడ్డు, ఉత్తరం: బి-షెడ్యూల్ ఆస్తి, దక్షిణం: శ్రీనివాస అయ్యంగార్ ఇల్లు . ఈ సరిహద్దుల్లో కొలతలు తూర్పు-పశ్చిమ: 36 అడుగులు, లేదా 10.973 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 18 అ॥లు లేదా 5.49 మీటర్లు. 648 చదరపు గజాలకు సమానమైనది లేదా 72 చదరపు గజాల స్థలం. ఇందులో 648 చదరపు గజాల ఆర్.సి.సి. పైకప్పు గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, & రెండవ అంతస్తు మరియు మూడవ అంతస్తులో 420 చదరపు అడుగుల ఆర్.సి.సి. పైకప్పు ఇల్లు. మరియు అన్ని అనుభవ హక్కులతో ఈ ఇంటికి అనుబంధంగా ఉన్న స్థిరమైన తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం కరెంట్ సర్వీస్, వైరింగ్ మొదలైనవి"		

చట్టంలోని సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో మొత్తం బాకీ చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత/లుకు సూచించడమైనది. విఫలమైన పక్షంలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన ప్రస్తావించిన 13 (2) సెక్షన్ కింద జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన పిమ్మట తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

తేదీ : 24.12.2024,
ప్రదేశము : చిత్తూరు

సం/- అధీకృత అధికారి,
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి:ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-పుంగనూరు: రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని, యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమల మండలంలోని కళాశాల నుండి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ సర్కిల్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మున్నా, నియోజకవర్గ కార్యదర్శి మన్సూర్, సోమల మండలం అధ్యక్షురాలు ఫోజియా గారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ 2100 కోట్లు వసతి దీవెన 1480కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల కాక విద్యార్థులకు కోర్సులు అయిపోయినప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యులు మీరు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులకు తెలియజేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లిస్తేనే మీకు పరీక్షలకు అనుమతి ఇస్తామని కళాశాల యజమానులు తెలియజేస్తున్నారు. అ ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థుల కష్టాలు తీర్చాలని పేర్కొన్నారు. అదేవిధంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కళాశాల యాజమాన్యాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ కి వసతి దీవెనకి అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థినికి పరీక్షలు రాసేందుకు అనుమతించాలి అదేవిధంగా వారి సర్టిఫికెట్లు కూడా విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. నారా లోకేష్ గారు మా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని హామీ ఇచ్చినప్పటికీ ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు విద్యాశాఖ మంత్రి మాటను గాలికి వదిలేసి విద్యార్థులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని మండిపడ్డారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఉన్నటువంటి జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సోమల మండల అధ్యక్షురాలు ఫోజియా, లేడీస్ కన్వీనర్ మిస్బా, సహాయ కార్యదర్శి స్వాతి, పుంగనూరు నియోజకవర్గ కోశాధికారి సాద్‌తో పాటు కళాశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి

-జనమాల గురవయ్య

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఈ నెల 26వ తేదీ గురువారం నిర్వహించనున్న భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం శత జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనమాల గురవయ్య మాట్లాడుతూసీపీఐ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అనేక పోరాటాలు చేసి విజయం సాధించామన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సీపీఐ పోరాటాలు చేస్తోందన్నారు. శ్రామిక వర్గానికి అండగా ఉంటూ సీపీఐ వారి గొంతుక అయిందన్నారు. అనేక పోరాటాల్లో విజయం సాధించిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. ఇలాంటి చరిత్ర కలిగిన సీపీఐ శత జయంతి ఉత్సవాలు వాడవాడనా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసిరాజన్, పట్టణ కార్యదర్శి రోద్ద గోపి, గ్రామీణ మండల కార్యదర్శి మించల శివకుమార్, తొట్టంబేడు మండల కార్యదర్శి శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు చారుశీల, నియోజకవర్గ నాయకులు గురవయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు మురళి, నరసింహారావు, ఏఐవైఎఫ్ నాయకులు ముని తదితరులు పాల్గొన్నారు.

వైయస్ జగన్‌కి దబ్బల శ్రీమంత రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: వైయస్సార్సీపి పార్టీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సూళ్లూరుపేట మున్సిపల్ చైర్ పర్సన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి ఇడుపులపాయలోని మాజీ ముఖ్యమంత్రి నివాసంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి దబ్బల శ్రీమంత్ రెడ్డి తల్లి గారైన దబ్బల సౌదామిని నీ ఆప్యాయతగా పలకరించారు. ప్రతి ఏడాది క్రిస్మస్ పర్వదినాన శ్రీమంత్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆనవాయితీగా ఇడుపులపాయకి వెళ్లి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద పూలమాల ఉంచి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులతో కలసి విందు ఆరగించి ఫ్రీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఆనవాయితీ.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏపి 108 సర్వీస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన సమితి ఏర్పాటు

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లా అధ్యక్షులుగా-గిరిధర్ ప్రధాన కార్యదర్శిగా-అన్నపూర్ణ.కోశాధికారిగా-సురేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెంకటేష్ ఉపాధ్యక్షులుగా శుభకర్ సహాయ కార్యదర్శిలుగా మోహనచంద్ర ఓబులేష్ రాష్ట్ర నాయకులుగా సాల్మన్ రాజు దిలీప్ లు ఎన్నిక కావడం జరిగింది మరో 14 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు స్లాబ్ సిస్టం రద్దు చేయాలి - ఉద్యోగులందరికి సమాన వేతనం -30 వేలు కనీసం ఇవ్వాలి- ఏ ఐ టి యు సి డిమాండ్ అరబీందో కాంట్రాక్ట్ యాజమాన్య దోపిడీని అరికట్టాలి ఉద్యోగస్తుల హక్కులు కాపాడాలి అందుకోసం ఉద్యోగులు పోరాటలకు సిద్ధం కండి ఏఐటీయూసీ ఆధ్వర్యంలోఆంధ్రప్రదేశ్ 108 సర్వీస్ ఎంప్లాయిస్ యూనియన్ తిరుపతి జిల్లా జనరల్ బాడీ సమావేశం గిరిధర్ గారి అధ్యక్షతన తిరుపతి ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఆ సందర్భంగా నూతన సమితి ఏర్పాటు చేయడం జరింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి కే రాధాకృష్ణ హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఉద్యోగుల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం పడాలని కొన్ని తీర్మానాలు చేయడం జరిగిందిమొదటి తీర్మానం జిల్లాలో 108 సర్వీసులలో 206 మంది పని చేయాల్సి ఉండగా 173 మంది మాత్రమే పనిచేస్తున్నారని మిగిలిన- 33 ఖాళీలను వెంటనే పూర్తి చేయాలని.రెండవ తీర్మానంగా - అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ వారు స్లాబ్ ల పేరుతో ఉద్యోగస్తుల వేతనాలలో భారీ కోతలు విధించి కాంట్రాక్టు యాజమాన్యం లాభాలు గడిస్తోందని స్లాబులు వెంటనే రద్దుచేసి పైలెట్లకు ఇస్తున్న 28 వేల రూపాయలు టెక్నీషియన్స్ కు ఇస్తున్న 30 వేల రూపాయలు స్లాబుల విధానాన్ని రద్దుచేసి 108 సర్వీస్ లో పనిచేస్తున్న అందరికీ సమానంగా 30 వేల రూపాయలు అందరికీ ఇవ్వాలి మూడవ తీర్మాణంగా- ప్రావిడెంట్ ఫండ్ (పి ఎఫ్)- కార్మికుల జీతాలలో కట్ చేసి. యాజమాన్య వాటాను యాజమాన్యం వేయాలి అలా కాకుండా కూడా కార్మికుల జీతాలలోనే కట్ చేయడం చాలా దుర్మార్గ0 అందుకు అరవిందోఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ వారు చెల్లించాల్సిన వారి వాటాను కూడా కార్మికుల వద్ద నుండి కట్ చేయడం చాలా దుర్మార్గమన్నారు. ఐదవ తీర్మానంగా కాంట్రాక్ట్ అగ్రిమెంట్ లోఉన్నా విధంగా ప్రతి ఏడాది పది నుంచి 30% వరకు ఇంక్రిమెంట్ ఇవ్వాలని ఉన్నా గత మూడు సంవత్సరాల కాలంగా ఎలాంటి ఇంక్రిమెంట్లను ఉద్యోగస్తులకు ఇవ్వకపోవడం సరైంది కాదని వెంటనే మూడు సంవత్సరాల అరియర్స్ ఇంక్రిమెంట్లను వెంటనే ఉద్యోగస్తులకు చెల్లించాలి పై సమస్యల పరిష్కారం కోసం జిల్లా మేనేజర్ గారికి వినతిపత్రం సమర్పించాలన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ఒక ద్విచక్ర వాహనంతోసహా 8 మంది నిందితులు అరెస్టు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజవర్గం నాగలాపురం మండలం ఎస్.కె మడుగు రెప్పాల తిప్పకు సమీపంలో అక్రమం గా తరలిస్తున్న 69 ఎర్ర చందనం దుంగలను తిరుపతి రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి ఒక ద్విచక్ర వాహనంతో సహా 8 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ముందస్తు సమాచారం అందడంతో రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ ఎస్పి శ్రీనివాస్ పర్యవేక్షణలో పోలీసులు సోమవారం రాత్రి ఎస్కే మడుగు ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ ఎర్రచందనం తరలిస్తున్న కూలీలపై మెరుపు దాడికి పూనుకున్నారు. ఈ నేపథ్యంలో దాదాపు 20 లక్షలు విలువ చేసే 69 ఎర్రచందనం దుంగలు,479 కిలోల ఎర్రచందనం,ఒక మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ముగ్గరు ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే పాత నేరస్తులులతో పాటు ఐదు మంది కూలీలను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి టాస్క్ ఫోర్స్ జిల్లా ఎస్పి సుబ్బరాయుడు అన్నారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన తిరుపతి టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్‌ని,డీఎస్పీ ఎండీ షరీఫ్, ఆర్ఐ చిరంజీవి,ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్,ఆర్ఎస్ఐ నరేష్ మరియు ఇతర సిబ్బందిని టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి, జిల్లా ఎస్పీ అభినందించారు.

బెల్ట్ షాపులపై పోలీసుల కొరడా

-అంతరాష్ట మద్యం పట్టివేత -అక్రమ మద్యం అమ్మకాలపై బెల్టు తీస్తాం: ఎస్సై

విశాలాంధ్ర-వెదురుకుప్పం: వెదురుకుప్పంలో బెల్టుషాపులు పై పోలీసులు కొరడా జులిపించారు.అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవని స్థానిక ఎస్సై వెంకటసుబ్బయ్య హెచ్చరించారు. మంగళవారం కొండకింద పల్లి లో అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులు నరసింహా రెడ్డి,మల్లికార్జున ను అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై వివరించారు. వీరి నుంచి స్వాధీనం చేసుకున్న మద్యం సీజ్ చేసినట్లు చెప్పారు. మండల పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మద్యం అమ్మకాలు పై సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఘనంగా ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా 72వ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఏ పీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జెండాను ఏ పీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. బాలరాజు నాయుడు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎం. బాలరాజు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులు ఏర్పాటు అయి నాటి నుండి నేటి వరకు క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు పనిచేస్తున్న వైద్య ఉద్యోగుల సమస్యల పైన ఏఐటియుసి అండతో నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తూ సమస్యలు పరిష్కారం కోసం ఇటు ప్రభుత్వంతో అటు సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారం చేస్తున్న ఏకైక సంఘం ఏ పీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అన్నారు. ఏ పీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ లోని సీనియర్ నాయకులు కృషి ఫలితంగా నేటికీ నూతన తరం నాయకులు పనిచేస్తున్నారని అన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వైద్య ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సమాన పనికి సమాన వేతనం కల్పించడానికి ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు యస్ .నాగరాజు, ఏఐటీయూసీ నాయకులు మణి, రమాదేవి ఏపీమెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే .వెంకటేష్ ,ఏ పీ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి చంద్ర, ఏ పీ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ , అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సి .కే. జయ చంద్ర , సిస్టర్స్ యూనియన్ నాయకులు ఝాన్సీ, సరిత, విజయ కుమారి,చిత్తూరు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ, శంకర్, దామోదర్ రెడ్డి, సుబ్బు, సుందర్ రాజ్, లతా విక్టోరియా అమ్మాల్ రాణి, హైచ్ బాలాజీ రావు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా, నా క్లయింట్ ఎమ్.మధు తండ్రి ఎమ్.నారయ్య సూచనల మేరకు దిగువ పేర్కొన్న షెడ్యూలు ఆస్తికి సంబందించిన మూలపత్రం నెం.2300/2015 తేది: 16-04-2015 ఒరిజినల్ కాపీని రేణిగుం ట బస్‌స్టాండ్ వద్ద పోగొట్టు కున్నాను. దాని కొరకు నాక్లయింట్ సదరు రేణిగుంట పోలిస్ స్టేషన్ నందు కంప్లైంటు దాఖలు చేసినారు MLD012400483283 తేది:14-12-2024. కావున ఆ ఒరిజినల్ మూలపత్రముతో ఎటువంటి లావాదేవిలు జరిపిన అవి చెల్లనేరవు. సదరు ఒరిజి నల్ డాక్యుమెంట్ ఎవ్వరికైనా దొరికిన యడల నాకు గానీ నా క్లైంటుకు గానీ ఇవ్వవలసినది. అట్టు కాకుండా సదరు పత్రము పై ఎలాంటి విక్రయ, అగ్రిమెంట్, తనఖాలు చేసిన యడల అవి చట్టరీత్యా ఎంతమాత్రము చెల్లనేరవు. అట్టివార్లపై నా క్లైయింట్ తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాద్యులగుదురని హెచ్చరించడమైనది. కావున క్రింద పేర్కొన్న షెడ్యూ లు ఆస్థి పై ఎటువంటి ఆక్షేపణలు, ఆరోపణలు ఎవరి కైనను ఉన్న ఎడల ఈ ప్రకటన ప్రచురించిన తేది మొదలు ఏడు(7) దినములలోపల క్రింద తెలిపిన అడ్రస్సుకు తెలియపరచవలసిందిగా తెలియజేయడ మైనది.

షెడ్యూలు

తిరుపతి జిల్లా, తిరుపతి, రేణిగుంట సబ్.డి.రేణి గుంట మండలం, నెం. 5 రు ఆర్. మల్లవరం గ్రూ పు, ఆర్. మల్లవరం గ్రామ లెక్కదాఖలా, ఆర్.మ ల్లవరం గ్రామకంత సర్వే నెం. 297/2 రులో గల డోర్ నెం.1-5 రు ఎ.సి.సి. రేకుల యింటికి హద్దులు, కొలతలు:
తూర్పు: తిరుపాలు గారి ఇల్లు, **పడమర:** మునస్వామి శెట్టి గారి జాగా, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** పసుపులేటి విజయకుమార్ గారి జాగా.
ఈ మద్య తూ.ప.అడుగులు 33 1/2, ఉ.ద. అడు గులు 32 1/2 మొత్తం 120 చ॥గ॥లు గల జాగా, ఇందులో 216 చ॥అ॥ ల ఎ.సి.సి. రేకుల ఇల్లు.

BHOJANALA SINDHUJA, M.A.,LL.M.,
ADVOCATE, #19-4-140, S.T.V.Nagar, TIRUPATI

శ్రీచైతన్యలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్థానిక శ్రీరాంనగర్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరి విద్యార్థులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రీ ప్రైమరి విద్యార్థులు దివి నుంచి భువికి దిగి వచ్చిన ఏంజెల్స్ ను మరిపించేలా ముస్తాబై వచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రూపాదేవి మాట్లాడుతూ లోకాన్ని కాపాడడానికి వచ్చిన రక్షకుడు అయిన ఏసుక్రీస్తు ఈరోజున పుట్టారని మనం క్రిస్మస్ ని జరుపుకుంటున్నామని తెలుపుతూ ముస్తాబై వచ్చిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఏజీఎం సురేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ వారివారి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించిన రోజున ఏసుక్రీస్తు ఆనందిస్తారని తెలిపి, విద్యార్థులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ప్రీ- ప్రైమరి ఇన్‌ఛార్జులు థామస్, కల్పన, ఉపాధ్యాయునులు రజని, శాంతి, శైలజ, తను శ్రీ, లీలా, అనూష పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్‌కు మహర్దశ - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర -పిచ్చాటూరు : సత్యవేడు నియోజకవర్గంలోని 12 ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు మహర్దశ కలగనున్నట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం సంక్షేమ శాఖ డిడి చెన్నయ్య తో కలిసి ఎమ్మెల్యే ఆదిమూలం పిచ్చాటూరు మండలం పిచ్చాటూరు, వెంగల తూరు ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ ను సందర్శించారు. మంజూరైన నిధులతో చేపట్టనున్న పనులపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలోని 12 ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళ మరమ్మతుకు రూ.1.03 కోట్లు నిధులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఇందులో పిచ్చాటూరు మండలం పిచ్చాటూరు హాస్టల్ కు రూ.1810 లక్షలు మంజూరు అయిందని, ఆ నిధులు తో చేపట్టనున్న పనుల వివరాలను అక్కడే ఉన్న హాస్టల్ వార్డెన్ ను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ మార్కెటింగ్ చైర్మన్, క్లస్టర్ ఇం ఛార్జి డి. ఇలంగోవన్ రెడ్డి, ఆయకట్టు చైర్మన్ డి.రవి, చిన్న రాయల్, మనోహర్, శరవణ,సి.రుకేష్ ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రభుత్వ విప్ పెళ్లిరోజు వేడుకలు

-శుభాకాంక్షలు తెలిపిన భీమినేని చిట్టిబాబు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ప్రభుత్వ విప్,జిడినెల్లూరు ఎమ్మెల్యే డా వి.ఎం థామస్ వివాహదినోత్సవం వేడుకలు చెన్నై లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీడి నెల్లూరు నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇందులో భాగంగా పాలసముద్రం కు చెందిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,తిరుపతి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే థామస్ వారి దంపతుల తో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జీడి నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్,ఎస్సి సెల్ అధ్యక్షుడు గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బంగారమ్మ ఆలయంలో తులాభారం ఏర్పాటు

విశాలాంధ్ర-కార్వేటినగరం : కార్వేటినగరంలోని శ్రీ బంగారమా ఆలయంలో మంగళవారం కార్వేటినగరం వాస్తవ్యులు రేవతి రాజేష్ కుమారుడు చిరంజీవి నితిన్కి తులాభారం నిర్వహించడం జరిగిందని ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్ తెలిపారు. ఈ తులాభారం ద్వారా రు. 3700 రూపాయలు నితిన్ తల్లిదండ్రులు ముడుపు చెల్లించుకున్నారని, ఈ నగదును ఆలయ కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు తెలిపారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే సదస్సులు

విశాలాంధ్ర - వి. కోట: రైతులకు భూ సమస్యల నుండి విముక్తి కల్పించాలనే ఉద్దేశంతో సత్వర పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తోంది తెదేపా నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన వి. కోట మేజర్ పంచాయతి పరిధిలోని రైతుల కోసం స్థానిక సచివాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిష్కారం కోసం 11 మంది రైతులు అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ మోహన్ రెడ్డి, సర్వేయర్ సద్దాం, సర్పంచ్ లక్ష్మమ్మ తో పాటు తెలుగుదేశం నాయకులు రంగనాథ్, రాంబాబు, సుబ్బన్న, ధీరజ్, నారాయణ స్వామి, రాము, ముకుంద నాయుడు పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీల పై జాగ్రత్త అవసరం:అసిస్టెంట్ కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: వినియోగదారులు మోసపూరిత ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వివిధ మాధ్యమాల ద్వారా వచ్చే వ్యాపార ప్రకటనలను విశ్లేషించుకొని నిర్ణయం తీసుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు పివికెఎన్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ కలెక్టర్ పాల్గొని విద్యార్థులకు విని యోగ దారుల రక్షణ చట్టం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల సంక్షేమం కోసం 24 డిసెంబర్ 1986 సం.లో మొట్టమొదటి సారిగా వినియోగదారుల రక్షణ చట్టం కార్యరూపం దాల్చిందని, ఈ చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వినియోగదారులు ఈ - కామర్స్, డిజిటల్ వర్తకం పై ఎక్కువ మక్కువ చూపుతున్నారని, డిజిటల్ లావాదేవీల సమయంలో జాగ్రత్త అవసరమన్నారు. ఆన్ లైన్ కొనుగోలు సమయం లో గుర్తింపు పొందిన వెబ్ సైటు ల ద్వారా కొనుగోలు చేసుకోవడం మంచిదని, నగదు చెల్లింపు పేజీలు సురక్షితంగా ఉన్నాయా అన్ని విషయాన్ని సరిచూసుకోవాలన్నారు. ఉచిత బహుమతులు, డిస్కౌంట్ సేల్స్ వలలో పడొద్దన్నారు. బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ నెంబర్, సివివి నెంబర్, పాస్ వర్డ్ లాంటి వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దన్నారు. వినియోగదారులు తాము కొన్న వస్తువులు లేదా పొందిన సేవల విషయంలో మోసపోయిన సందర్భాలలో జిల్లా వినియోగదారుల ఫోరం , రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ను ఆశ్రయించి కేసు ఫైల్ చేసి న్యాయం పొందవచ్చన్నారు. జాతీయ వినియోగదారుల సహాయ కేంద్రం 14404 లేదా 1915 నెంబర్ లకు సంప్రదించవచ్చన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ రాష్ట్ర వినియోగదారుల సహాయక కేంద్రం ద్వారా వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని, దీని కోసం 1800 425 0082/1967 నెంబర్ కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు పొంద వచ్చన్నారు. ఈ సందర్భంగా మేలుకొలుపు - వినియోగదారుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా సంచికను అసిస్టెంట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డిఎస్ఓ శంకరన్, వినియోగదారుల కమిషన్, చిత్తూరు మెంబర్ సలీం, పివికెఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జీవన జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్ బెనగల్ మృతికి ప్రజానాట్యమండలి సంతాపం

విశాలాంధ్ర తిరుపతి : దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత ప్రముఖ సినీ దర్శకులు శ్యాం బెనగల్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి సీనియర్ నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి చంద్ర నాయక్ చిన్నం పెంచలయ్యలు ఒక సంయుక్త ప్రకటనలో సంతాపాన్ని ప్రకటించారు అభ్యుదయ భావజాలం కలిగిన శ్యాం బెనగల్ మృతి చెందటం కళారంగానికి తీరని లోటని ఎన్నో సామాజిక ప్రయోజనంతో కూడుకున్న చిత్రాలకు ఆయన పని చేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు ప్రజానాట్యమండలి కార్యకలాపాల పట్ల సానుకూల దృక్పథంతో వారు ఉండేవారని తెలిపారు. తన ప్రతిభ ప్రతీకగా పద్మశ్రీ పద్మభూషణ్, అవార్డులతో పాటు ఏడుసార్లు జాతీయ అవార్డులు కూడా అందుకున్నారు ఈ లెజెండరీ డైరెక్టర్ 2003లో ఇందిరా గాంధీ జాతీయ సమైక్యతా పురస్కారం 2013లో ప్రఖ్యాత అక్కినేని నాగేశ్వరరావు అవార్డు దాదాసాహెబ్ ఫాల్కే ఇలా ఎన్నో ప్రతిష్టాత్మక పురస్కారాలు కీర్తి కిరీటంలో నిలిచాయని అన్నారు ఆయన మృతికి సంతాపం వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు

జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి ఎస్వి ఆర్ట్స్ కళాశాల నందు జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం, వినియోగదారుల వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమం లో "వినియోగదారుల న్యాయపాలనకు పర్చు వాల్ విచారణ మరియు డిజిటల్ సౌలభ్యం " అనే అంశంపై సదస్సు నిర్వహించబడినది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు స్నేహలత మాట్లాడుతూ ' 'వినియోగదారుల హక్కులను పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఓ సామాజిక బాధ్యతగా కృషి చేయాలని నాణ్యత లోపం వల్ల గాని ,సేవ లోపం వల్ల గాని , జరిగిన నష్టానికి ఆయా సంస్థలపై నష్టపరిహారం కోరేటప్పుడు ఐదు లక్షల రూపాయలు వరకు ఎలాంటి ఫీజు లేకుండా నేరుగా వినియోగదారులే. జిల్లా కమిషన్లో ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందవచ్చు గతంలో కంటే ఇప్పుడు చాలా త్వరగా న్యాయం జరిగే అవకాశం ఉందని , ప్రతి ఒక్కరూ జిల్లా కమిషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచలం రాజు మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని, బాధ్యతగా కొన్న ప్రతి వస్తువు బిల్లు అడిగి తీసుకోవాలని ,చట్టాల్ని సద్వినియోగం చేసుకోని, నష్టపోకుండా ఉండాలని కోరారు. ఈ చట్టంలో ఆన్లైన్ వ్యాపారాలు డిజిటల్ లావాదేవీలు, అసత్యపు ప్రకటనలు, కల్తీ పదార్థాలు విక్రయించిన వారి పైన, కఠిన చర్యలు తీసుకుంటూ వినియోగదారులకు తక్షణం న్యాయం జరిగేందుకు జాతీయ హెల్ప్ లైన్ నెంబర్1930, ఆన్లైన్ నష్టం జరిగినప్పుడు, నెంబర్1915 మరియువాట్సప్ నెంబర్

ఇంటి పట్టాలు ఇప్పించండయ్యా

- రెవెన్యూ సదస్సులో అవిలాల గ్రామస్తులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయితీ పరిధిలోని అంబేద్కర్ కాలనీ, సుబ్బయ్య కాలనీ, చానప్ప కాలనీలో 30 ఏళ్లుగా గ్రామంలో జీవనం సాగిస్తున్న ఉంటున్న తమకు ఇంటి పట్టాలు ఇప్పించాలని తిరుపతి రూరల్ మండల తహశీల్దార్ బి. రామాంజనేయులు నాయక్ ను అవిలాల పంచాయతీ వాసులు కోరారు. మంగళవారం రెవెన్యూ సదస్సులో సర్పంచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ అవిలాల పంచాయతీలోని అంబేద్కర్ కాలనీ, సుబ్బయ్య కాలనీ, చానప కాలనీ, వినాయక నగర్ వాసులకు 30 ఏళ్లుగా స్థిర నివాసం ఏర్పరుచుకుని సాగిస్తున్న కనీసం ఇంటి పట్టాలు లేవని వివరించారు.అదేవిధంగా స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరారు. సర్వేనెంబర్ 25లో అన్యాక్రాంతమైన కాలువను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు సన్మానం

విశాలాంధ్ర-తొట్టంబేడు: సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం ను మంగళవారం తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళినాయుడు సన్మానించారు. కేవీబీపురం మండలం కర్లపూడిలో ఎమ్మెల్యే ఆదిమూలం ను గాలి మురళి నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కర్లపూడి ఆయకట్టు అధ్యక్షులు చీళ్ళ వెంకటముని రెడ్డి పాల్గొన్నారు.

బెస్ట్ అకడమీషన్

అవార్డు-2024 అందుకున్న డాక్టర్ ఎన్. బాలసుబ్రమణ్యం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలోని శ్రీ పద్మావతి స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన "సస్టైనబుల్ డెవలప్‌మెంట్: జెనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మల్టీడిసిప్లినరీ స్ట్రాటజీస్" అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సు, అవార్డుల కార్యక్రమంలో "ఉత్తమ విద్యావేత్త 2024" అవార్డును శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలోని అధ్యాపకుడు డాక్టర్.ఎన్. బాల సుబ్రహ్మణ్యం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆచార్యులు, పరిశోధకులు, అకడమిక్ కన్సల్టెంట్లు డాక్టర్ బాలుకు శుభాకాంక్షలు తెలిపారు.

రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి:తహసీల్దారు

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి తహసీల్దారు లక్ష్మీనారాయణ అన్నారు. శ్రీకాళహస్తి మండలం ఎంపేడులో మంగళవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు భూ, రెవిన్యూ సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘ కాలికంగా భూ సమస్యలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దాదాపు 70శాతం భూ సమస్యలు వస్తున్నాయన్నారు. ఇది గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్షేత్ర స్థాయిలో రెవిన్యూ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారన్నారు. ఈ సదస్సులతో గ్రామీణ ప్రాంతాల్లో చాలా సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ఈ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామని తహసీల్దారు లక్ష్మీనారాయణ చెప్పారు. ఈ సదస్సులో శ్రీకాళహస్తి మాజీ వైస్ ఎంపీపీ, టీడీపీ సీనియర్ నేత తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి, కాపుగున్నేరి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, గురవారెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్లూమింగ్ బడ్స్‌లో ఘనంగా క్రిస్టమస్ సంబరాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: స్థానిక బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో క్రిస్టమస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలలోని ప్రీప్రైమరీ మరియు ప్రైమరీ విద్యార్థులు క్రిస్టమస్ శాంట క్లాజ్ యొక్క క్యాప్‌ని వారే స్వయంగా తయారు చేసి ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. శాంట క్లాజ్ వచ్చి పిల్లలతో మమేకమయ్యారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరెస్పాండెంట్ బి.హితేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్టమస్ అనే పండుగ ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచంలోని క్రైస్తవులందరు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని ఏసుక్రీస్తు చేసిన బోధనలు కులమతాలకు అతీతంగా ఆచరింపతగినవని, బ్లూమింగ్ బడ్స్ పాఠశాల కులమతాలకు అతీతంగా అన్ని పండుగలను జరుపుతూ అందులోని అంతరార్థాన్ని పిల్లలకు వివరించి బావి తరాలకు సంస్కృతి, సాంప్రదాయాల పట్ల ఆశక్తిని ఇమిడింప చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహా పాఠశాలలో

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర- కార్వేటి నగరం : కార్వేటినగరం స్థానిక శ్రీ లక్ష్మీనరసింహ జూనియర్ కళాశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కళాశాల నిర్వాహకులు దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు సందేశాన్ని విద్యార్థులకు వివరించారు. కరుణ, దయ, ఓర్పు, శాంతి,మార్గం ద్వారా ప్రజలలో గుర్తుండిపో యారన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ కిషోర్ మాట్లాడుతూ ప్రపంచమంతా 25వ తేదీన క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని అందులో విద్యార్థులు కూడా తమ పాత్రను పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గ భవాని శ్రీను సతీష్ వేణుగోపాల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: ప్రస్తుతము ఈ రబీ సీజన్లో వరి పంట వేసిన రైతులు అందరూ పంటల బీమా కట్టుకోవాలి. ఈ పంటల బీమా ప్రస్తుతం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథక ము క్రింద అమలు జరుగుతుంది. రబీ సీజన్లో వరి పంట గ్రామం యూనిట్గా నిర్ణయించడం జరిగింది. ఇందులో ఒక హెక్టారుకు 1,05,000/- చొప్పున పాలసీ వర్తిస్తుంది. ఇందు కొరకు రైతులు ఒక ఎకరాకు రూ.630/- చొప్పున ప్రీమియం మొత్తమును కట్టుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి ఎన్. కవిత తెలియజేయడమైనది. ఇప్పటివరకు సులూరుపేట సబ్ డివిజన్ పరిధిలో తడ, దొరవారిసత్రం , సూళ్లూరుపేట మండలాలలో 2000 మంది రైతులు 400 హెక్టార్లకు ప్రీమియం మొత్తమును చెల్లించడం జరిగింది. ఈ ప్రీమియం కట్టుటకు డిసెంబరు 31 వ తేదీని చివరి తేదీగా నిర్ణయించారు. ప్రీమియం కట్టుకోదలచిన రైతులు ఆయా సచివాలయ గ్రామ వ్యవసాయ సహాయకులు సంప్రదించాలన్నారు.

నైపుణ్యంతో కూడిన విద్యతోనే జీవిత లక్ష్యం సాధ్యం

రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు

విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలి: ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుధారాణి
అంతరాలను వీడి లక్ష్యం వైపు విద్యార్థులు సాగాలి: మాజీ ప్రిన్సిపాల్ మురళీధర్
విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తాం - శివశంకర్ నాయక్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యంతో కూడిన విద్యను అందిపుచ్చుకున్నప్పుడే జీవిత లక్ష్యం సాధించి అవకాశాలు ఉంటాయని శ్రీ వెంకటేశ్వర వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు తెలిపారు. సోమవారం వర్సిటీ పరిధి సెనేట్ హాల్‌లో గిరిజన నవ సమాజ్ తృతీయ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నవ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు పాలిత్యా శివశంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ భూపతి నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందించడానికి 1215 కోట్లను వెచ్చించి రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఎస్వీయూ పరిధిలో కూడా 20వేల చదరపు అడుగుల స్థలాన్ని ఇందుకోసం సమకూర్చా మన్నారు. మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మురళీధర్ మాట్లాడుతూ విద్యార్థులు అంతరాలను వీడి జీవితంలో లక్ష్యసాధన కోసం శ్రమించాలని, విద్యార్థి దశ చాలా గొప్పదని ఎక్కడ సమయాన్ని వృధా చేసుకోవద్దని సూచించారు. మాజీ ప్రిన్సిపాల్ పద్మనాభం మాట్లాడుతూ విద్యార్థి సంఘాల నాయకుడిగా శివశంకర్ నాయక్ వారి అభ్యుదయానికి అవసరమైన కార్యక్రమాలను చేయాలని నిత్యం తపిస్తుంటాడన్నారు. న్యాయవాది మాసుమయ్య మాట్లాడుతూ దేశంలో జనాభా పెరుగుదలతో ఉపాధి అవకాశాల కల్పన కష్ట సాధ్యమవుతోందని, నిరుద్యోగ సమస్యలను నిర్మూలించడానికి ప్రత్యేకమైన సూత్రాన్ని కనుగొని ప్రభుత్వాల దృష్టికి తీసుకొని పోతే వారు మాత్రం ప్రజలు బానిసత్వంలో బతకాలనే ఆలోచనతో ఉన్నట్టుగా తెలుస్తోందన్నారు. విద్యార్థి దశలోని జీవిత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధన కోసం కృషి చేయాలని ప్రైవేట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. గిరిజన నవ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షు పాలిత్యా శివ శంకర్ నాయక్ మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం, విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించుకోవడానికి తగిన కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలను చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అతిథులకు, విద్యార్థి సంఘాల నాయకులకు ఘనంగా సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, సినీ నేపథ్య గాయకుడు దేవా, ఆనందయ్య ఆలపించిన భక్తి, సినిమా గీతాలు అందరినీ అలరించాయి. విజయ్ తన మిమిక్రీతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా జీవిఎస్ అధ్యక్షులు బాలునాయక్, తిరుపతి జిల్లా అధ్యక్షులు సురేంద్ర,

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం పెద్దఈటిపాకం గ్రామానికి సమీపంలో మినీటెంపో వ్యాన్లో అక్రమంగా తరలిపోతున్న మూడున్నర టన్నుల రేషన్ బియ్యాన్ని శ్రీసిటీ పోలీసులు పట్టివేశారు.శ్రీసిటీ డీఎస్పీ వైడేశ్వరరావు సూచనల మేరకు సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎస్సై హరిప్రసాద్ పోలీస్ బృందం మంగళవారం తెల్లవారుజామున సత్యవేడు టు వరదయ్యపాలెం మెయిన్ రోడ్లో పెద్దఈటిపాకం వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ నేపథ్యంలో పోలీసులు మినీ టెంపోవ్యాన్ ఆపి తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యం బయటపడింది.బియ్యం తరలింపుకు సంబంధించి రికార్డులు లేకపోవడంతో మినీవ్యాన్తో సహా రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఇందుకు సంబంధించి పెద్దఈటిపాకం గ్రామానికి చెందిన ఒకరిని అదుపులోకి తీసుకున్నారు.స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం,మినీ టెంపో వ్యాన్ను శ్రీసిటీ పోలీస్ స్టేషన్కు తరలించారు. పరార్లో ఉన్న ముగ్గురిని త్వరలోనే పట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు.రేషన్ బియ్యాన్ని సంబంధిత రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై హరిప్రసాద్ చెప్పారు.ఇటీవల కొల్లడం గ్రామంలో అక్రమంగా దాచి ఉంచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సంబంధిత నిందితులను అరెస్టు చేయడంతో పాటు కోర్టులో హాజరపరిచి రిమాండ్కు తరలించారు.

విజయం పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు నగరంలోని విజయం సిబిఎస్ ఈ పాఠశాలలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రైస్తవ సాంప్రదాయ వేషధారణ, క్రిస్మస్ తాత మేరీ మాత వేషధారణలతో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల అధినేత తేజోమూర్తి, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ శైలజ మూర్తి, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకులు దాడి

- వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: మద్యం మత్తులో యువకులు దాడి చేయగా ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాలైన వ్యక్తిని చికిత్స కొరకు తిరుపతి రుయాకు తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండడంతో మెరుగైన చికిత్స కొరకు ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి కొత్తపేట భారత నగర్ నివాసి పి.సుధాకర్ (37) ఏపీఎస్ ఆర్టీసీ కండక్టర్ గా కుప్పంలో విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం సుధాకర్ విధులు నిర్వహించుకొని చంద్రగిరి కి అర్ధరాత్రి సుమారు 11:30 గంటల ప్రాంతంలో ఒంటరిగా చంద్రగిరి బైపాస్ నుండి కొత్తపేట రైల్వే ఫీడర్ (పుట్టాలమ్మ గుడి వైపు) నడుచుకుంటూ వెళుండగా గుర్తుతెలియని యువకులు మద్యం మత్తులో దాడి చేసి అతనిని తీవ్రంగా గాయపరిచారు. ఈ దాడిలో సుధాకర్ తలకి తీవ్ర గాయాలయ్యాయి. దాడి జరిగే సమయంలో స్థానికులు రావడంతో వారు అతనిని వదిలేసి పారిపోయారు. సమాచారం అందుకున్న చంద్రగిరి పోలీస్ రక్షక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని చికిత్స కొరకు చంద్రగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండడంతో మెరుగైన చికిత్స కొరకు తిరుపతి రుయా కి తరలించారు. సుధాకర్ తల భాగంలో ఎముక దెబ్బ తగలడంతో చికిత్స కొరకు కుటుంబ సభ్యులు తిరుపతి అమర ప్రైవేట్ హాస్పటల్ కు తరలించడంతో ప్రస్తుతం ఎమర్జెన్సీ వార్డు లో సుధాకర్ చికిత్స పొందుతున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతుల సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర -పిచ్చాటూరు : పిచ్చాటూరు మండల పరిధిలో ముడియూరు, అప్పంబట్టు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని పిచ్చాటూరు మండల వ్యవసాయ అధికారి సి. సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాస్ కేవీకే శాస్త్రవేత్త డీఎల్ శ్రీనివాసులు పర్యటించి ఆయన మాట్లాడుతూ కె.వి.కె తరపున వేరుశనగ, సూర్యకాంతి విత్తనం, నువ్వులు విత్తనం మరియు మేలైన రకాన్ని ముడియూరు, అప్పంబట్టు,కారూరు రైతులకు 30 వ తేదీ సరఫరా చేస్తారని తెలియపరిచారు. సత్యవేడు సహాయ వ్యవసాయ సంచాలకులు జె.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైతులతో వరి, వేరుశెనగ, మినుములు, ఎలా సంరక్షించుకోవాలో తెలిపారు.

స్వచ్ఛ శ్రీకాళహస్తికి సహకరించండి

-వాడపల్లి జయచంద్రనాయుడు

విశాలాంధ్ర- తొట్టంబేడు: స్వచ్ఛ శ్రీకాళహస్తికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తొట్టంబేడు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్, టీడీపీ సీనియర్ నేత వాడపల్లి జయచంద్ర నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు మంగళవారం ఆయన తొట్టంబేడు మండలం కారాకొల్లులో ఇంటింటికీ చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాడపల్లి జయచంద్రనాయుడు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నపుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. కూటమి ప్రభుత్వం పరిశుభ్రత, ఆరోగ్యానికి మంచి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందులో భాగంగానే కారాకొల్లులో ఇంటింటికీ చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ అవకాశం ప్రజలు వినియోగించుకోవాలని జయచంద్రనాయుడు కోరుకున్నారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా చెత్త బుట్టల్లో వేయాలన్నారు. పంచాయితీ సిబ్బంది ప్రతిరోజు చెత్త సేకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రోజా, నీటి సంఘం అధ్యక్షుడు చంగమ నాయుడు, మాజీ సర్పంచ్ రమణయ్య, వనజమ్మ, రేఖ, నీరజ, బత్తయ్య, నాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆన్ లైన్ లో హాట్ కేకుల్లా బుక్కైన శ్రీవారి దర్శన టికెట్లు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : 10 రోజుల వైకుంఠ ద్వార దర్శనం రూ.300 టికెట్ల కోటా విడుదల చేసిన విషయం తెలిసినదే విడుదలైన 25 నిమిషాల వ్యవధిలోనే 1.40 లక్షల టికెట్లు బుక్ చేసుకున్న భక్తులు జనవరి 10 నుండి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తున్న టిటిడి ఈనెల 10,11 వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజుల్లో 10 వేల చొప్పున మిగిలిన ఎనిమిది రోజుల్లో రోజుకు 15 వేల టికెట్లు విడుదల చేసిన టిటిడి టికెట్ల కోసం 14 లక్షల హిట్స్ వచ్చినట్టు తెలిపిన టిటిడి

వీరభద్ర స్వామి దేవాలయంలో అన్నదానం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని త్యాగ రాజ వీధిలో ఉన్న శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం స్వామి వారికి విశేష పూజలు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించి, ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి దాతలుగా శ్రీ బాపూజీ సేవా సమితి, ఎపి ఎస్పీ డి.సి.ఎల్- నెల్లూరు తదితరులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తుమ్మూరు ముని మోహన్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి మంగళ వారం అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ప్రతి ఒక్కరు చిన్నతనం నుండే సేవా దృక్పథాన్ని అలవరచు కోవాలన్నారు.

ఎర్రచందనం స్మగ్లర్లపై పోలీసుల ఆకస్మిక దాడులు

విశాలాంధ్ర - తిరుపతి : ముగ్గరు ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే పాత నేరస్తులు లతో పాటు ఐదు మంది కూలి లు అరెస్ట్:సుమారు రూ. 20 లక్షలు విలువ గల 69 ఎర్రచందనం దుంగలు, బరువు 479 లు మరియు ఒక మోటర్ సైకిల్ స్వాధీనం జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్.,కేసు వివరాలు: రెడ్ శాండర్ టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ వారి పర్యవేక్షణలో టాస్క్ ఫోర్సు సిబ్బంది కి రాబడిన సమాచారం మేరకు నిన్నటి దినం అనగా 23.12.2024 తేది రాత్రి తిరుపతి జిల్లా, నాగలాపురం మండలం, రేప్పాల తిప్ప సమీపమున అటవీ ప్రాంతం లో ఆకస్మిక దాడులు జరిపి అక్రమ రవాణా చేయడానికి ఎర్రచందన దుంగలు సిద్ధం చేస్తున్న పురుంకి చెందిన సురేంద్ర, నాగలపురంకి చెందిన మునివేలు, తమిళనాడు సేలం జిల్లా కు చెందిన మేస్త్రి సెల్వ రాజి తోరై స్వామి మరియు ఐదు మంది తమిళ కూలి లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. పట్టుబడిన ఎర్రచందనం విలువ సుమారు ఇరవై లక్షల రూపాయలు ఉంటుందని ఇన్చార్జి టాస్క్ ఫోర్స్ జిల్లా ఎస్పి ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్ అన్నారు.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన తిరుపతి టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ వారిని, డీఎస్పీ ఎండీ షరీఫ్, ఆర్ఐ చిరంజీవి , ఇన్స్పెక్టర్ ఎం. సురేష్ కుమార్, నరేష్ మరియు ఇతర సిబ్బంది ని టాస్క్ ఫోర్స్

మార్క్స్ ట్యాంపరింగ్‌కు పాల్పడిన ప్రొఫెసర్‌ను తొలిగించాలి

- పరీక్షల విభాగాన్ని ప్రక్షాళన చేసి విద్యార్థుల భవిష్యత్తు ను కాపాడాలి: విద్యార్థి సంఘాల డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలోని కళాశాలలో మార్క్స్ ట్యాంపరింగ్ జరగడం ఆందోళనకరం అని బీసీ విద్యార్థి సంఘం, విద్యార్థి సంఘాం, జై భారత్ విద్యార్థి సంఘం నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఇంచార్జ్ వీసీ, డీన్, రిజిస్ట్రార్ లతో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రతిష్టత్మక మైన వెటర్నరీ యూనివర్సిటీ లో ఇలాంటి తప్పిదలు జరగడం వల్ల పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తు గందరగోళనికి గురు చేసిందని నాయకులు విమర్శించారు. అకాడమీక్ పీరియడ్ అయిపోయాక ఇంటర్నల్ మార్క్స్ కొన్ని రోజుల వ్యవదిలోనే ప్రొఫెసర్స్ మార్క్స్ పంపాక ఇక రిజల్ట్స్ వచ్చే ముందు ఎవరు ఆ పరీక్ష పత్రాలని తెలియకుండా స్ట్రాంగ్ రూంలో భద్రపరచడం జరుగుతుంది అని కానీ రిజల్ట్స్ వచ్చే ముందు ఒక అసోసియేట్ ప్రొఫెసర్ వెళ్లి అక్కడ భద్రత అధికారులను బెదిరించి మార్క్స్ టాంపరింగ్ చేయడం సిగ్గు చెటని వారు అన్నారు. తక్షణమే టాంపరింగ్ కు పాల్పడిన ప్రొఫెసర్ ను తొలిగించాలని, పరీక్షలు విభాగని ప్రక్షాళన చేసి పటిష్టంగా భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి భగత్ రవి,బీసీ విద్యార్థి సంఘాం జాతీయ అధ్యక్షులు నాగేశ్వరావు,విజయ్, కార్యదర్శి రామకృష్ణ నాయుడు, నాయకులు చంద్ర, జై భారత్ విద్యార్థి సంఘామ్ నాయకులు భార్గవ్, సంఘాం స్వరేష్ నాయక్ నాయకులు బాల, శివ అబ్బాష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శత జయంతి

ఉత్సవాలను జయప్రదం చేయండి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ గూడూరు నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్

విశాలాంధ్ర-గూడూరు: డిసెంబర్ 26న జరిగే సిపిఐ శత వసంత ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సిపిఐ నియోజవర్గ కార్యదర్శి శశి కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో కమ్యూనిజం మాస పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి పేదల పక్షాన నిలబడే పార్టీ సిపిఐ పార్టీ అని పేర్కొన్నారు. అనంతరం గూడూరు సిపిఐ నియోజవర్గ కార్యదర్శి జి శశి కుమార్ మాట్లాడుతూ సిపిఐ మనదేశంలో పేద బడుగు బలహీన వర్గాలను చేరదీసిందన్నారు. ఈనెల 26 న జరిగే సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని నియోజకవర్గ కార్యకర్తలు కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంబేటి చంద్ర య్య, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏఐఎస్ఎఫ్ నియోజక వర్గ కార్యదర్శి యశ్వంత్, మున్సిపల్ యూనియన్ నాయకులు రాఘవులు, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి క్రిస్మస్ కానుక పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో దివంగత పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి సంపూర్ణ సహకారంతో మంగళవారం గూడూరు చర్చి వీధి నందు గల జి.ఎం.యు.పి స్కూల్ ఆవరణము నందు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నిరుపేదలైన 15 క్రిస్టియన్ కుటుంబాలకు ప్రగతి క్రిస్మస్ కానుక గా 18 రకాల పలసరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసుక్రీస్తు జన్మించిన రోజు క్రిస్మస్ దినముగా జరుపుకుంటారని ఈ సందర్భంగా నిరుపేదలకు ప్రగతి సేవా సంస్థ ద్వారా పేదలు పండగ బాగా జరుపుకోవాలని ఉద్దేశంతో 18 రకాల ఫల సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ యమహా సుబ్రహ్మణ్యం, ప్రగతి కుటుంబ సభ్యులు మెడనూరు సురేష్ రెడ్డి, పి. శ్రీనివాసులు, పిడి కరిముల్లా, గోల్డ్ షాప్ మల్లికార్జున, వై కృష్ణారెడ్డి, డిష్ నాగరాజు, పోతిరెడ్డి పెంచలయ్య, సంచి మన ప్రసాద్, శ్యామ్, కృష్ణారెడ్డి, కోటా శ్రీనివాసులు నాగేంద్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర- రేణిగుంట: సెమీ క్రిస్మస్ సందర్భంగా రేణిగుంట మండలం గురవరాజుపల్లి ఎస్టీ కాలనీ లోని గిరిజన మహిళలకు పద్మ మహిళ మండలి ప్రాజెక్ట్ ఆఫీసర్ జూలియన్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం గిరిజన మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ పేదవారిలోని దేవుడు న్నాడన్న యేసు ప్రభువు మాటలను స్ఫూర్తిగా తీసుకొని పేదవారికి నా వంతు సహాయం చేస్తున్నానని అన్నారు. గిరిజనులకు ఎటువంటి సహాయం చేయడానికి అయినా పద్మ మహిళా మండలి సిద్ధంగా ఉందని తెలిపారు. గిరిజనులు చదువుతోనే సమాజంలో విలువను పొందుతారని కాబట్టి పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి బాగా చదివించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో వార్డు మెంబర్ సుబ్బమ్మ,శీను, అంగన్వాడి కార్యకర్త ధరణి, నాగమ్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కార్వేటి నగరం : కార్వేటినగరంలోనే గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ పుష్పాలతో అమ్మ వారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కె ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్, వివిధ గ్రామాలకు చెందినభక్తులు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచండి

విశాలాంధ్ర-గంగవరం: సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని వ్యవసాయ శాఖ ఏడీ మధుసూదన్ అన్నారు. మంగళ వారం పశుపాతూరు, గుండుగల్లు గ్రామంలో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు విధిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని, తదుపరి ఎరువులు వాడకం చేయాలన్నారు. ఎ ప్రతి రైతుకు ఓ ఐడీ నెంబర్ కేటాయించడం వలన రాయతీలు పొందడం సులభం అవుతోందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని హేమలత సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

జిల్లాలో 4.71 కోట్ల ఎంపీ నిధులతో గ్రామాలకు మౌలిక సౌకర్యాలు

చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు పార్లమెంట్ సెగ్మెంట్లో 4.71 కోట్ల ఎంపీ నిధులతో గ్రామీణ ప్రాంతాలకు మౌలిక వసతులు కల్పించినట్లు చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాదరావు ఒక ప్రకటనలు తెలిపారు. కేవలం ఆరు నెలల కాల వ్యవధిలోనే నియోజవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంపీ నిధులతో గ్రామాలకు సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణంతోపాటు పలుచోట్ల కమ్యూనిటీ భవనాలను కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనేక చోట్ల ఈ పనులు పూర్తి కాగా మరికొన్ని ప్రాంతాల్లో నిర్మాణ దశలో ఉన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో నియోజకవర్గంలోని అనేక సమస్యలను పార్లమెంట్లో ప్రస్తావించి ఆ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా జిల్లాలో మామిడి రైతులు ప్రతి ఏడాది ధరలు లేక నష్టపోతున్న నేపథ్యంలో మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించడానికి నిర్దేశించిన మ్యాంగో బోర్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింద న్నారు. మ్యాంగో బోర్డు ఏర్పాటు పరంగా కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు ఎంపీ తెలిపారు. జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో చిత్తూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వివరించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పాకాల లో రైల్వే కోచ్ డిపో ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, త్వరలోనేనిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. దీంతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కడంతోపాటు జిల్లా రైల్వేపరంగా అభివృద్ధి సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పారిశ్రామికంగా జిల్లాను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఎంఎస్ ఎంఈలపై ప్రత్యేక దృష్టిసారించి, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఢిల్లీ నుంచి ప్రత్యేక బృందాన్ని జిల్లా కేంద్రమైన చిత్తూరుకు తీసుకొచ్చి పలు సమావేశాల ద్వారా యువతకు అవగాహన కల్పించడం జరిగింద న్నారు. చిత్తూరు మండలం దిగు మాసపల్లి వద్ద అలాగే గంగాధర్ నెల్లూరు మండలంలోని చిన్న వేపంజేరి ప్రాంతాల్లో అండర్ బ్రిడ్జ్ నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. కేవలం 6 నెలలు కాలంలోనే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు.

ఎస్వీయే విద్యార్థులకు టీసీఎస్‌లో ఉద్యోగం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ విద్యా ప్రకాశానంద ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో బీయస్సీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన సుధీర్ బాబు, జగదీష్ అనే విద్యార్థులు టీసీఎస్ లో ఉద్యోగం సాధించారు. ఈ ఇద్దరినీ టీసీఎస్ కంపెనీ వారు గ్రాడ్యుయేట్ ట్రెయినీలుగా ఎంపిక చేసుకున్నారు. ప్రభుత్వ కళాశాలలో చదివి టీసీఎస్ కంపెనీలో ఉద్యోగం సాధించిన సుధీర్ బాబు, జగదీష్ ను మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నరసింహవర్మ సన్మానించారు. ఈ విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇచ్చిన కంప్యూటరు సైన్సు విభాగాధిపతి బి.సతీష్ కుమార్,ఆప్టిట్యూడ్, రీజనింగ్ లో శిక్షణ ఇచ్చిన జేకేసీ ఎఫ్పీఎం గిరిజను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పరంధామయ్య, డాక్టర్ రాజేంద్రుడు, డాక్టర్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో ఉన్న ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూల్ నందు క్రిస్మస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలందరూ శాంతా క్లాజ్, ఫైరీస్ వేషధారణలో వచ్చారు. స్కూల్ కరస్పాండెంట్ చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి క్రిస్మస్ గురించి స్నేహం శాంతికి ప్రతీక అయిన శాంతా క్లాజ్ గురించి పిల్లలతో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్కూల్, కాలేజ్ యాజమాన్యం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో

ఐబీయం శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-గంగవరం: ఐబీయం కంపెనీచే మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు నైపుణ్యం శిక్షణ తరగతులు ప్రారంభించి నట్లు కరెస్పాండెంట్ రవీంద్ర బాబు తెలిపారు. ఎడ్. కామ్ వెబ్సైట్లో విద్యార్థులకు సంబంధించిన 10వేలు కోర్స్ లు ఉన్నాయని వాటిపైన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా వారం రోజుల పాటు మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ నిర్వహించడం జరుగుతుందని అకాడమీ అడ్వైసర్ రాజేంద్ర రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పలువురు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర-పుత్తూరు : పుత్తూరు మండల పరిధిలో పరమేశ్వర మంగళ గ్రామం వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది పోలీసులు కథనం మేరక పరమేశ్వర మంగళం ఏ ఏడబ్బుకు చెందిన కె శాంతమ్మ (59)రోడ్డు దాటుతుండగా సమయంలో తిరుమల నుండి చెన్నైకి వెళుతున్న కారు ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది కారు సైతం రోడ్డు పక్కనే ఉన్న కాల్వలోని దూసుకుపోవడంతో అందులోనే ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. వీరిని నగరి ఏరియా ప్రభుత్వం ఆసుపత్రికి చికిత్స అందిస్తున్నారు ఈ మేరకు పుత్తూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా జనసేన నాయకుని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పుంగనూరు: జనసేన పార్టీ మండల అధ్యక్షులు విరుపాక్షి జన్మదినం మంగళవారం రోజున కావడంతో ఆయన అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు అలాగే ఆయన స్వతహాగా ఆటో డ్రైవర్ కావడంతో ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు సభ్యులు ఉదయాన్నే పట్టణంలోని ప్రముఖ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కష్టంలో ఉన్న ప్రతి పేదవాడికి నేనున్నానని భరోసా ఇచ్చే నేత జనసేన మండల పార్టీ అధ్యక్షులు విరుపాక్షి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సి వి రెడ్డి శ్రీకాంత్ కడుపు రమణ గంగాధర్ జనసేన నాయకులు పగడాల రమణ శివకుమార్ రెడ్డి నరేందర్ రెడ్డి హరినాయక్ బాలాజీ నాయక్ జునార్దన్ రాయల్ రేవంత్ శ్రీనివాసులు నాయుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం:తహశీల్దార్

విశాలాంధ్ర- కార్వేటి నగరం : రైతుల శ్రేయ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మండల తహసీల్దార్ కొమ్ము నాగరాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆర్కేవిబి పేట గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ రైతులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారన్నారు. రైతుల సమస్యలను పరిష్కారం కోసమే ఈ రెవెన్యూ సదస్సు అని తెలిపారు. పలువురు రైతులు వినతిని అందించారు. అనంతరం టిడిపి నాయకులు ఢిల్లీ బాబు రెడ్డి,హేమంత్ రెడ్డి, చెంగల్రాయులు తహసీల్దార్ కొమ్ము నాగరాజు, మండల సర్వేయారు బాబును సాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దివ్య, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలంకరణలో తూగుండ్రం సిఎస్ఐ చర్చి

విశాలాంధ్ర -గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం దళితవాడలోని సి ఎస్ ఐ చర్చి విద్యుత్ దీపాల తో అలంకరించారు. మంగళవారం ఈ సందర్భంగా తూగుండ్రం పాస్టేట్ రెవరెంట్ జాన్ నవీన్ మాట్లాడుతూ తూగుండ్రం సి ఎస్ ఐ చర్చ్ విద్యుత్ కాంతులతో అలంకరించి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలకు ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. చర్చి ఆవరణలో బోధతో గుడిసె ఏర్పాట్లు చేసి ఏసు జన్మ వృత్తాంత బొమ్మలతో ఏర్పాటు చేసి అలంకరించారు .

సదాశివపురంలో స్టార్టర్లు దొంగతనం

విశాలాంధ్ర -ఏర్పేడు : ఏర్పేడు మండలం సదాశివపురం గ్రామంలో అర్ధ రాత్రి సమయంలో దాదాపు గా 100 మంది రైతుల మోటార్ వైర్లు, స్టాటర్లు దొంగతనం చేయబడ్డాయి. ఇందులో దాదాపుగా స్టాటర్లు 130 దాకా పోయాయి. రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైరు పెట్టిన నెలకి ఈ విధంగా దొంగతనం కాబడితే పైరుని ఎలా కాపాడుకోవాలి, ఇప్పటికే అప్పులు చేసి పంట పెట్టాము అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

గుండెపోటుతో అంగన్వాడీ వర్కర్ మృతి

విశాలాంధ్ర-కార్వేటినగరం: గుండెపోటుతో అంగన్వాడీ వర్కర్ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని కార్వేటినగరం పెద్ద దళితవాడలో మంగళవారం చోటు చేసుకుంది. కార్వేటినగరం పెద్ద దళితవాడ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న చిన్నకుట్టి(52)కి ఉదయం ఆకస్మాత్తుగా గుండె పోటు రావడంతో కుటుంబ సభ్యులు గుర్తించి ఆస్పత్రికి తరలించే లోపే ఆమె మృతి చెందినట్లు తెలిపారు. దీంతో ఐసీడీఎస్ సీడీపీవో పద్మసునంద, సూపర్ వైజర్లు, పలువురు అంగన్వాడీ సిబ్బంది ఆమె మృతి దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

ఆలయ ధర్మకర్త పై గ్రామస్తులు ఫిర్యాదు

విశాలాంధ్ర -గంగాధర నెల్లూరు: గంగాధరనెల్లూరు మండలం వరత్తూరు పంచాయతీ కాలేపల్లి లోని ధర్మరాజుల గుడి ఉంది. ఈ గుడికి ధర్మకర్తగా కోదండరెడ్డి వ్యవహరిస్తున్నారు. మంగళవారం రెవిన్యూ సదస్సులో గుడి ధర్మకర్తపై ఫిర్యాదు చేసిన గ్రామస్తులు . గుడిమాన్యంకు చెందిన 5 ఎకరాల భూమిని ధర్మకర్త పేరుతో ఎలా మార్పిడి చేస్తారని గ్రామస్తులు ధ్వజం. ఆ విషయంగా ఆ 5 ఎకరాల భూమి గుడిమాన్యందా లేదంటే కోదండరెడ్డి కి చెందినదా నిగ్గు తేల్చాలని గ్రామస్థులు తాసిల్దార్ చంద్రశేఖర్ ను డిమాండ్ చేశారు.

రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

జిల్లా అధ్యక్షులుగా ఏ.ఆర్.కుమార్

విశాలాంధ్ర-పలమనేరు : రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా పలమనేరుకు చెందిన ఉపాధ్యాయులు ఏ.ఆర్.కుమార్ నియమితు లయ్యారు.రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర ఆదేశాలు మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగభూషణం ఈ మేరకు నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు.ఏ.ఆర్.కుమార్ గతములో అన్ని సంఘాలలో పని చేసిన అనుభవాల రీత్యా ఆర్.ఈ.ఎఫ్ నందు మహాత్మా జ్యోతిభా పూలే, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలతో పని చేయనున్నారని డాక్టర్ నాగభూషణం తమ ఆశాభావం వ్యక్తంచేశారు.కాగా జిల్లాలో ఆర్.ఈ.ఎఫ్ ని బలోపేతం చేసి రిజర్వేషన్ ఉద్యోగుల సమస్యలపై తీవ్ర కృషి చేయడానికి త్వరలో జిల్లాలోని అన్ని తాలూకా మండలం కమిటీ లు వేయనున్నట్లు ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు ఏ.ఆర్. కుమార్ తెలిపారు.అదే రీతిలో నాపై నమ్మకముంచి ఈ పదవి అప్పగించిన రాష్ట్ర ఆర్.ఈ.ఎఫ్ ప్రతినిధుల బృందానికి ఈ సందర్భంగా ఏ.ఆర్.కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు అందించారు.

యూసీ మాస్ జాతీయ స్థాయి పోటీలలో

మదర్ థెరిసా విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర - పెద్దపంజాణి : యూసీ మాస్ అబాకస్ జాతీయ స్థాయి పోటీలు 2024 న్యూఢిల్లీ లో నిర్వహించారు ఈ పోటీలలో మదర్ తెరిసా సిబిఎస్సి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న హెచ్ దక్ష ఈ పోటీల్లో పాల్గొని జాతీయస్థాయిలో తృతీయ స్థానం కైవసం చేసుకున్నారని మదర్ థెరిసా పాఠశాలల యాజమాన్యం కరస్పాండెంట్ డాక్టర్ రవీంద్ర బాబు తెలిపారు విద్యార్థిని విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని ఉద్దేశించి ప్రసంగిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

లింగ నిష్పత్తి వ్యత్యాసం కారణాలు శోధించండి తగిన నివారణ చర్యలు చేపట్టాలి:కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి దుర్వినియోగ పరచరాదని, సదరు స్కానింగ్ పరీక్షల ద్వారా గర్భస్థ శిశువు ఎదుగుదల పరిశీలించుటకు మాత్రమే వినియోగించాలని, లింగ నిష్పత్తి వ్యత్యాసం కారణాలు శోధించి చట్టాన్ని అతిక్రమిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ పిసి ఎన్డిటీ డిస్ట్రిక్ట్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ చైర్మన్ హోదాలో ఎస్పీ ఎల్. సుబ్బారాయుడుతో కలిసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, పోలీస్ అధికారులు, ఎన్జీఓ తదితర కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి దుర్వినియోగం చేయరాదని, సదరు స్కానింగ్ పరీక్షల ద్వారా గర్భస్థ శిశువు ఎదుగుదల పరిశీలించుటకు మాత్రమే వినియోగించాలని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. లింగ నిష్పత్తి వ్యత్యాసం కారణాలు శోధించి చట్టాన్ని అతిక్రమిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రీ నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ (నిబంధన మరియు దుర్వినియోగం నివారణ) నియమాలు 1994, 1996 మేరకు ప్రీ-కాన్సెప్షన్ మరియు ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ (లైంగిక ఎంపిక నిషేధం) చట్టం పక్కాగా అమలు కావాలని ఆదేశించారు. డిఎంహెచ్ఓ వివరిస్తూ డెకాయ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. విన్స్ ఎన్జీఓ మాట్లాడుతూ ఆడ పిల్లలపై చిన్న చూపు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, డిఎస్పీ శ్రీలత, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని శాంతకుమారి, డాక్టర్ శ్రీనివాసులు, డెమో, విన్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు మీరా తదితరులు పాల్గొన్నారు.

జేబులు ఫుల్.. ఆదాయానికి గండి

పరిధి దాటి పనులు -చేతివాటంలో నేతలతో పోటీ

అనుమతులు లేకనే ఎన్నో పనులు - శ్రీకాళహస్తి విద్యుత్ శాఖలో అవినీతి లీలలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పరిధి దాటిన పనులకు ఆ శాఖ ఉన్నతాధికారుల అనుమతులు తీసుకోవాలి. ఆ పనులకు ఆ శాఖకు నిబంధనల ప్రకారం చెల్లింపులు చేయాలి. తర్వాత కానీ ఆ పనులు చేపట్టే అవకాశం లేదు. కానీ ఆ తంతు లేకుండానే కానిచ్చేశారు. సిండికేట్ గా ఏర్పడిన కొంత మంది అధికారులు తమ చేతివాటం ప్రదర్శించారు. నిబంధనలకు తూట్లు పొడిచారు. సామాన్య ప్రజలకు సవాలక్ష అంక్షలు పెట్టిన వారు సంపన్నులకు మాత్రం పచ్చజెండా ఊపేశారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టి తమ జేబులు నింపేసుకున్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో శ్రీకాళహస్తి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో ఈ అవినీతి లీలలు సాగాయి. నాటి ప్రభుత్వ పాలన వైఫల్యాలను పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు. గత పాలనలో కొంత నాయకులు ఇష్టారాజ్యంగా అవినీతి, అక్రమాలకు పాల్పడి పుష్కలంగా దోచేశారనే ఆరోపణలున్నాయి. ఈ సిండికేట్ అవినీతిపై ఆ శాఖ ఉన్నతాధికారులకు ఆధారాలతో రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు అనుమతులు లేకుండా సిండికేట్ గా ఏర్పడిన ఆదాయానికి గండికొట్టి అనధికారికంగా చేసిన కొన్ని పనుల వివరాలిలా ఉన్నాయి. శ్రీకాళహస్తి సబ్ డివిజన్ తొట్టంబేడు సెక్షన్ బంగారమ్మ కాలనీలో నాగాలమ్మ గుడికి సమీపంలో ఓ వ్యక్తి బహుళ అంతస్తుల భవనానికి ఏలాంటి ప్రతిపాదనలు లేకుండానే ఎనిమిది ఇళ్ళుకు సర్వీసులిచ్చారు. ఇందుకు లక్షకుపైగా ముట్టినట్లు ఆరోపణలున్నాయి. శ్రీకాళహస్తి ఆపరేషన్ సెక్షన్ లో కొత్త కోనేరు (పూసల వీది దగ్గర) వద్ద అనధికారిగా ఒక పోల్ ను మార్చారు. శ్రీకాళహస్తి ఆపరేషన్ సెక్షన్ లో బహుదూర్ పేటకు తూర్పు వైపున గల శాంతి నగర్ నందు ఒక 100 కె.వి.ఎ.డి.టి.ఆర్ అనధికారికంగా మార్పు చేశారు. శ్రీకాళహస్తి ఆపరేషన్ సెక్షన్ బహుదూర్ పేట రామారావు టిఫిన్ సెంటర్ దగ్గర అనధికారికంగా ఒక ఎల్ టి పోల్ మార్చారు. బహుదూర్ పేట పాత పెట్రోలు బంకు దగ్గర అనధికారికంగా ఒక కొత్త పోలు వేశారు. కొత్తపేట నందు అపార్ట్మెంట్ సందులో ఒక ఎల్ టి పోల్ వేశారు. ఎస్ డీకే నగర్ నందు ఒక వెంచర్ కు 7 పోల్స్ అనధికారికంగా వేశారు. కొత్తపేట బాలికల ఉన్నత పాఠశాల ఎదురుగా 611 కెవి పోల్స్ మార్పు చేశారు. ఆర్టీసీ బస్టాండు వద్ద అనధికారికంగా పోల్స్ మార్చారు. నగరి వీధి ప్రక్కన పాత పోస్టాపీసు వద్ద 100 కె.వి ఎడిటిఆర్ అనధికారికంగా మార్పు. రాజీవ్ నగర్ నందు లైన్స్, పోల్స్ సుమారు 2 కి.మీ కొత్త కండ్రిగ వరకు అనధికారికంగా వేశారు. స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ వద్ద 33 కె.వి పోల్సు ఏడు మార్పు చేశారు. అమ్మపాళెం గ్రామం దగ్గర 33 కేవీ పది పోల్స్ అనధికారికంగా మార్పు చేశారు. శివం కళ్యాణ మండపం దగ్గర అనధికారికంగా 2 పోల్సు వేశారు. అక్కుర్తి దగ్గర 33 కె.వి పోల్స్ నాలుగు మార్చారు. వాంపల్లి దగ్గర వెంచర్లో 4 పోల్స్ మార్పు. బి.హెచ్.ఇ.ఎల్ కు పోయే 33 కేవీ లైన్ దగ్గర అనధికారికంగా 7 పోల్సు మార్చారు. వాగివేడు దగ్గర 33 కేవీ 3 పోల్సు మార్చారు. ఇనగలూరు దగ్గర సింగిల్ డిటిఆర్ అనధికారికంగా అమర్చారు. తొట్టంబేడు సెక్షన్ బంగారమ్మ గుడి దగ్గర 33 కేవీ 2 పోల్స్ మార్చారు. తొట్టంబేడు సెక్షన్ పెద్ద కన్నలి దగ్గర 33 కెవి ఒక పోల్ అనధికారికంగా మార్చారు. ఇలా గత వైసీపీ పాలనలో కొంత మంది అధికారులు చేతివాటం ప్రదర్శించి లక్షలాది రూపాయలను దోచుకున్నారనే ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిపి విద్యుత్ శాఖ ఆదాయమునకు గండి కొట్టిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు మరియు విద్యుత్ వినియోగ దారులు కోరుతున్నారు.

కిశోరి వికాసం పై అవగాహన



విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం సమావేశపు హాలు లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోరి వికాసం పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల మాట్లాడుతూ..11-18 సంవత్సరాలు ఉన్న కిశోరి బాలికల విద్య,వైద్యం,పోషణ,లింగవివక్ష,బాలికల రవాణా,పోక్సో,బాల్య వివాహాలు వంటి వాటిపై ఆవాహన కల్పించారు. బాలికలకు అందాల్సిన సేవలు అందించడం లో వంద శాతం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓ అండ్ పిఆర్డీ పురుషోత్తం,డిప్యూటీ తహసీల్దార్ కోమల,ఎస్సై వెంకట సుబ్బయ్య,విద్యాశాఖ, ఆరోగ్య శాఖ సిబ్బంది,మహిళ సంరక్షణ

శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు పిలుపు

విశాలాంధ్ర -చిత్తూరు : ఈనెల 26 తేదీన చిత్తూరులో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు..భారత కమ్యూనిస్టు పార్టీ ముఖ్య సమావేశం మంగళవారం పార్టీ కార్యాలయంలో సిపిఐ నగర కార్యదర్శి వి సి గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది సమావేశంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి టి .జనార్దన్ లు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఏర్పాటు అయి 2024 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా సిపిఐ కార్యకర్తలు శతజయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు అయి నాడు స్వాతంత్రం పోరాటం కోసం నినదించి సంపూర్ణ స్వాతంత్రం కావాలని బ్రిటీష్ వారిచే పలుకుట్రలు కుట్ర కేసులు ఎదుర్కొని ఈ దేశంలో భూసంస్కరణల అమలు కోసం, దున్నేవాడిదే భూమి అనేనినాదంతో ,కార్మికులకు 8 గంటల పని విధానం కోసం, విద్యా వైద్యం ప్రజలకు కల్పించాలని ,ఉపాధి హామీ కోసం పలు పోరాటాలు నిర్వహించి సాధించిందన్నారు తెలంగాణ సాయుధ పోరాటంలో 4,000 మంది సిపిఐ కార్యకర్తలు తుపాకీ గుండ్లకు బలి అయిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు ఫలితంగా నైజాం పాలన నుండి విముక్తి కల్పించి 10 లక్షల ఎకరాలు పంపిణీకి కృషిచేసిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు . నేడు దేశంలో కార్మిక వర్గం సాధించుకున్న హక్కులు, చట్టాలను కాలరాస్తున్నారని తీవ్రంగా విమర్శించారు రాజ్యాంగంలో పౌరులకు స్వేచ్ఛ, సమాన హక్కులు అవకాశాలు కల్పించిన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా ఉంటూ పేదరికం నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నదని తీవ్రంగా విమర్శించారు డిసెంబర్ 26న జరిగే శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు కే మణి, వి సి గోపీనాథ్, దాసరి చంద్ర, ఎం. విజయ్ కుమార్, వి .దామోదరం ,కే. విజయ గౌరీ, కే .రమాదేవి , ఏ .జమీలాబి, బి. కుమారి, ఏ. కవిత, కె రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నూతన డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వి.బాలకృష్ణ నాయక్ తిరుపతి జిల్లా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ని కలెక్టరేట్ నందు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువున్న తిరుపతి జిల్లాలో పని చేసే అవకాశం లభించటం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. తిరుపతి జిల్లాలో ముఖ్యంగా తిరుపతి పట్టణంలో విద్యా, వైద్యా రంగానికి పెద్ద పీట ఉందని వైద్య రంగంలో (ఆస్పత్రులలో) ఎటువంటి తప్పిదాలకు తావు లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

జిల్లాలో రెవెన్యూ సదస్సులకు 648 అర్జీలు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి మంగళవారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా డిసెంబర్ 24వ తేదిన 43 గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జరిగిన రెవెన్యూ సదస్సులో చంద్రగిరి శాసన సభ్యులు పులిపర్తి నాని రామచంద్రపురం మండలం, కుప్పం బాదురు గ్రామ రెవిన్యూ సదస్సులో మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సదస్సు నందు పాల్గొని చిన్న, సన్న కారు రైతులకు ఇలాంటి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ఒక గొప్ప సువర్ణవకాశమని ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా భూమి, రెవెన్యూ సమస్యలను పరిష్కరించు కోవాలన్నారు. ఈ రెవిన్యూ సదస్సులలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సంబందిత అధికారులు పాల్గొని విజయవంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారన్నారు. జిల్లావ్యాప్తంగా 11576 అర్జీలు అందాయని అందులో నేడు 648 అర్జీలు వచ్చాయని అందులో ఎంక్రోచ్ మెంట్ అఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై -5, అసైన్మెంట్ అఫ్ హౌస్ సైట్స్ పై -136, అసైన్మెంట్ అఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై -58, , మీ సేవ ద్వారా రెవెన్యూ పై -1, రీ సర్వే పై -44, ల్యాండ్ గ్రాబింగ్ పై -7, ఫాం 22ఎ పై -18, ఆర్ ఓ ఆర్ పై -229, ఇతర విషయాలకు సంబంధించి 134 వచ్చాయని తెలిపారు. ఈరోజు వచ్చిన అర్జీలలో 68 అర్జీల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడం జరిగిందని మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబందిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.